# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA
Telugu News Paper

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక — నిజం మా నైజం


పంచాంగం - 06 ఫిబ్రవరి 2026 - శుక్రవారం


శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
ఉత్తరాయణం - శిశిర ఋతువు
మాఘ మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - ఉ. 6:50
సూర్యాస్తమయం - సా. 6:09
తిథి - చవితి రా. 12:26ం వరకు
తరువాత పంచమి
సంస్కృత వారం - బృహస్పతి వాసరః
నక్షత్రం - ఉత్తర ఫల్గుని(ఉత్తర) రా. 10:57 వరకు
తరువాత హస్త
యోగం - సుకర్మ రా. 12:05ం వరకు
కరణం - బవ మ. 12:14 వరకు, బవ మ. 12:14 వరకు
వర్జ్యం - తె. 5:37 నుండి ఉ. 7:16 వరకు
దుర్ముహూర్తం - ఉ. 10:36 నుండి ఉ. 11:22 వరకు, మ. 3:08 నుండి మ. 3:53 వరకు
రాహుకాలం - మ. 1:55 నుండి మ. 3:19 వరకు
యమగండం - ఉ. 6:50 నుండి ఉ. 8:15 వరకు
గుళికాకాలం - ఉ. 9:40 నుండి ఉ. 11:05 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 5:14 నుండి ఉ. 6:02 వరకు
అమృత ఘడియలు - మ. 3:31 నుండి సా. 5:10 వరకు


సంపుటి: 3 సంచిక: 128 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ శుక్రవారం, ఫిబ్రవరి 06 2026 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


## వికసిత్ భారత్ లక్ష్యం దిశగా
# దేశం పరుగులు

- రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్
- ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది
- 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నాం
- ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణల అమలు
- దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదు
- మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ స్థానం
- కాంగ్రెస్‌కు దూరదృష్టి లేదు..ఓట్ బ్యాంక్ రాజకీయాలు
- రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో మోడీ
- విపక్షాల నిరసనల...నినాదాలు..చివరకు వాకౌట్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5 :** వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం ప్రస్తుతం దూసుకెళుతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం అన్ని జీవిత పార్శ్వాల్లో, వర్గాల్లో మార్పులు కనిపిస్తున్నా యని అన్నారు. సరైన దిశలో దేశం ముందుకు సాగుతోందని అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బ్జడెట్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోదీ రాజ్యసభలో ప్రసంగించారు. విపక్ష నేతల నిరసనలు, నినాదాల నడుమ ప్రధాని ప్రసంగించారు. ఆ తరువాత కొద్ది సేపటికే విపక్షాలు వాకౌట్ చేశాయి. అయితే, ప్రధాని మాత్రం తన ప్రసంగాన్ని కొనసాగించారు. స్వాతంత్య్రం తొలి నాళ్లల్లో మిగతా2లో...

## ప్రజాపాలన అందిస్తుంటే
# విషం చిమ్ముతున్నారు

- ఓ కుటుంబం మొత్తం ప్రభుత్వం పడిపోవాలని చూస్తోంది
- అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశాం
- ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియమ్మది
- పదేళ్లలో బిఆర్ఎస్ పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు
- బిజెపి అధ్యక్షుడు పాలమూరుకు వచ్చి హామీలపై మాట్లాడలేదు
- బిజెపికి ఈ ఎన్నికల్లో ఒక్కసీటు కూడా రాకుండా చేస్తాం
- కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్
- పార్టీ అభ్యర్థులు క్షేత్రస్థాయిలో కలసి పనిచేయాలని హితవు



**కరీంనగర్,ఫిబ్రవరి 5 :** ప్రజా ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలన అంది స్తుంటే కొందరు విషం చిమ్ముతున్నారని సిఎం రేవంత్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలని కుటుంబం మొత్తం దాడికి దిగుతోందని పరోక్షంగా కెసిఆర్ కుటుంబంపై ఆరోపణలు చేశారు. తెలంగాణలో 123 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లలో అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా గుమ్లాపూర్‌లో పర్యటించిన సీఎం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గుమ్లాపూర్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. తెలంగాణ ఏర్పాటు చేస్తామని సోనియాగాంధీ కరీంనగర్ గడ్డపై నుంచి మాట ఇచ్చారు. ఏపీలో పార్టీ అధికారం కోల్పోయినా మాట తప్పకుండా తెలంగాణ ఇచ్చారు. తెలంగాణను కాంగ్రెస్ ఇచ్చినా.. బీఆర్ఎస్‌కు మిగతా2లో...

## మేడారంలో అత్యాచారం
# ఘటన అబద్ధం

- తేల్చి చెప్పిన జాతీయ మహిళా కమిషన్



**ములుగు,ఫిబ్రవరి 5 :** మేడారం జాతరలో బాలికపై సామూహిక అత్యాచారం జరగలేదని జాతీయ మహిళా కమిషన్ ఎంక్వయిరీ మిగతా2లో...

## భగవంతుడిపైనా పగబట్టిన
# వైసిపి

- వైసిపి హయాంలో వరుసబెట్టి హిందుత్వపై దాడులు
- ఆలయాలు ధ్వంసం...రథం దగ్ధం..ఆభరణాల చోరీ
- సిట్ నివేదికలో వైసిపికి ఎక్కడా క్లీన్‌చిట్ ఇవ్వలేదు
- మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ ఆగ్రహం



**అమరావతి, 5 :** తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ విషయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సున్నిత అంశాలపై చాలా ఆలోచించి మాట్లాడాలని తెలిపారు. సిట్ నివేదికను సీఎం చంద్రబాబు తమకు చదివి వినిపించారని ప్రస్తావించారు. జంతువుల కొవ్వు మిగతా2లో...

## మేఘాలయలో
# అక్రమ బొగ్గు తవ్వకాలు

- పేలుడు ఘటనలో 16మంది దుర్మరణం




## అందుబాటులోకి
# భారత్ ట్యాక్సీ

- యాప్‌ను ప్రారంభించిన అమిత్ షా




## పదేళ్ల బిఆర్ఎస్ అభివృద్ధి...
# రెండేళ్ల కాంగ్రెస్ దోఖా పనులు

- తులం బంగారం వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయండి
- సిరిసిల్ల ప్రచారంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్




**రాజన్న సిరిసిల్ల,ఫిబ్రవరి 5 :** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీలకు చెందిన కీలక నేతలు ప్రచారంలో ఫుల్ బిజీగా ఉన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణం బివైనగర్ లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కేటీఆర్ పాల్గొన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే సిరిసిల్ల జిల్లాను తీసేస్తారని మిగతా2లో...

## పన్నెండేళ్లుగా తెలంగాణలో
# బానిస ప్రభుత్వాలు

- పదేళ్ల బిఆర్ఎస్,రెండేళ్ల కాంగ్రెస్‌తో ఒరింగింది శూన్యం
- మజ్లిస్ కనుసన్నల్లోనే రెండు ప్రభుత్వాల పాలన
- మద్యం ఆదాయం..భూముల అమ్మకం ఇదే పాలసీనా
- రేవంత్ సర్కార్‌పై ఘాటు విమర్శలు చేసిన కిషన్ రెడ్డి



**హైదరాబాద్,ఫిబ్రవరి 5 :** తెలంగాణను రక్షించుకోవా లంటే బీజేపీకి ఓటు వేయాలని ప్రజలకు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సూచిం చారు. పన్నెండు ఏళ్లుగా తెలంగాణలో బానిస ప్రభుత్వా లు నడుపుతున్నారని విమర్శించారు. మజ్లిస్ కనుసన్నల్లో బీఆర్ఎస్ పదేళ్లు బానిస పాలన చేస్తే.. కాంగ్రెస్ పార్టీ సైతం మజ్లిస్ ఓట్ల కోసం బానిస పాలన చేస్తుందంటూ మండిప డ్డారు. గురువారం హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మిగతా2లో...



## గ్రూప్-1 ఉద్యోగులకు
# ఊరట

- సింగిల్ బెంచ్ తీర్పును రద్దు చేసిన ధర్మాసనం

**హైదరాబాద్,ఫిబ్రవరి 5 :** గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు ఊరట కల్పించింది. గ్రూప్ 1 నియామకాల వ్యవహారంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు మిగతా2లో

## బిజెపిని గెలిపిస్తే
# దండిగా నిధులు

- ప్రచారంలో హామీలు గుప్పించిన బండి



TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం పరుగులు

(మొదటి పేజీ తరువాయి)

భారత్ ప్రపంచంలో 6వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేదని అన్నారు. కానీ, మునుపటి ప్రభుత్వాల విధానాల కారణంగా 2014 నాటికి 11వ స్థానికి పడిపోయిందని అన్నారు. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోందని అన్నారు. ఈయూ సహా 27 దేశాలతో భారత్ అనేక ఒప్పందాలు చేసుకుందని గుర్తు చేశారు. 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నామని చెప్పారు. రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్ సాగుతోందని అన్నారు. ఉత్పత్తి రంగంలో అనేక విజయాలు సాధించామని చెప్పారు. ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. భారత్‌లో ప్రతిభావంతమైన యువతకు కొరత లేదని వ్యాఖ్యానించారు. రానున్న 25 ఏళ్లు భారత్‌కు అత్యంత కీలకమని వ్యాఖ్యానించారు. దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదని కూడా తేల్చి చెప్పారు. ఒకప్పుడు భారత్ బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉండేదని అన్నారు. ప్రస్తుతం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతోందని చెప్పారు. ప్రపంచ సవాళ్లకు భారత్ పరిష్కారాలు చూపించే స్థితిలో నిలిచి ఒక ఆశాకిరణంగా మారిందని అన్నారు. అధిక వృద్ధి రేటు, తక్కువ ద్రవ్యోల్బణం కలగలిసిన అరుదైన స్థితిలో భారత్ ఉందని అన్నారు. మునుపటి ప్రభుత్వాల తప్పులను సరిచేసేందుకే అధిక శాతం తమ శక్తియుక్తులను వినియోగించాల్సి వస్తోందని అన్నారు. గత ప్రభుత్వాల కారణంగా మూటగట్టుకున్న ప్రతికూల అభిప్రాయాన్ని తొలగించుకుంటున్నామని అన్నారు. ఈ నష్టాన్ని సరిచేసేలా భవిష్యత్తుకు తగిన విధానాలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గ్లోబల్ సౌత్‌గా పేరు పడ్డ దేశాల తరపున భారత్ అంతర్జాతీయ వేదికలపై బలంగా తన వాణిని వినిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచదేశాలకు విశ్వసనీయ భాగస్వామిగా భారత్ అవతరించిందని చెప్పారు. కాంగ్రెస్‌కు దార్శనికత లేదని విమర్శించారు. ఫలితంగా భారత్ చాలా కాలం పాటు కష్టాలు పడిందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా వ్యవస్థలు బలహీనపడతాయని అన్నారు. ప్రపంచంలో అగ్రగామి దేశాలు భారత్‌తో వాణిజ్య ఒప్పందాల కోసం ఉత్సుకతతో ఉన్నాయని చెప్పారు. ఈయూ ట్రేడ్ డీల్‌తో ప్రపంచంలో స్థిరత్వంపై వివిధ దేశాలకు నమ్మకం పెరిగిందని అన్నారు. అమెరికాతో ఒప్పందంతో ఈ భావన మరింత బలపడిందని వ్యాఖ్యానించారు. ఇకపోతే కాంగ్రెస్‌పై ప్రధాని మోదీతీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీకి దూరదృష్టి, ఎటువంటి ప్రణాళిక లేదన్నారు. తనతోపాటు ఓ వర్గంపైనా ద్వేషాన్ని పెంచుకుంటోం దన్నారు. ఇటీవల లోక్‌సభలో చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రసంగించిన ప్రధాని మోదీ..

# ప్రజాపాలన అందిస్తుంటే విషం చిమ్ముతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు పట్టం కట్టారు. ప్రజా తీర్పును కాంగ్రెస్ పార్టీ శిరసావహించింది. పదేళ్లలో పన్నుల రూపంలో రూ.20లక్షల కోట్లు ప్రజలు ప్రభుత్వానికి కట్టారు. కానీ, పదేళ్లలో పేదలకు రెండు పడక గదుల ఇళ్లు కూడా కట్టించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మున్సిపల్ ఎన్నికలు వచ్చాయి.పాలమూరు జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి భాజపా జాతీయ అధ్యక్షుడిని తీసుకొచ్చారు. కాళేశ్వరం, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వలేదు, మెట్రో రైలు మంజూరు చేయలేదు..మూసీకి నిధులు ఇవ్వలేదు. రీజినల్ రింగ్‌రోడ్డు పూర్తి చేస్తామని చెప్పలేదు. ఇవేమీ ఇవ్వకుండా భాజపా జాతీయ అధ్యక్షుడిని ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించారు. దేశంలోని భాజపా అగ్రనేతలందరినీ ఎన్నికల ప్రచారానికి తీసుకొచ్చినా ఒక్క మున్సిపాలిటీ అయినా గెలుస్తారా? కాంగ్రెస్ సత్తా ఏంటో భాజపాకు చూపిస్తాం అని రేవంత్ అన్నారు. భాజపా, బీఆర్ఎస్ బంధం ఫెవికాల్ బంధం కాదా?. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవదానం చేసింది. ఓట్లు, సీట్లు దానం చేసి 8 చోట్ల భాజపా ఎంపీలను గెలిపించారు. 8 చోట్ల డిపాజిట్లు కోల్పోయినా తామే గెలుస్తామని బీఆర్ఎస్ రంకెలేస్తోంది. బీఆర్ఎస్ రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం..మూడేళ్లలోనూ కూలేశ్వరం అయింది. కాళేశ్వరాన్ని బీఆర్ఎస్ ఏటీఎంలా వాడుకుందని మోదీ, అమిత్ షా స్వయంగా చెప్పారు. కానీ, కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరిపించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిస్తే.. ఇప్పటి వరకు కేంద్రం స్పందించలేదు. దీనిపై కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. రాజకీయాల్లో డబ్బులతో కాదు.. నమ్మకంతోనే గెలుస్తామని మున్సిపల్ ఎన్నికల బరిలో దిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. 'ప్రజలకు నమ్మకం కలిగించండి.. అదొక్కటే మిమ్మల్ని గెలిపిస్తుంది' అని వారికి స్పష్టం చేశారు. గురువారం నాడు కరీంనగర్‌లో మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ఇవి కార్యకర్తల ఎన్నికలని తెలిపారు. కార్యకర్తలకు సముచిత స్థానం ఇచ్చినప్పుడే పార్టీ బలపడుతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని నేతలకు ఆయన సూచించారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లల్లో ఎన్నో సంక్షేమ పథకాలను అందించామని.. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందన్నారు రేవంత్ రెడ్డి. అయితే అధికార పార్టీలో టికెట్ ఆశించే వాళ్లు ఎక్కువగా ఉండటం సహజమని.. ఎంతో మంది పోటీ పడ్డా.. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ దక్కడం మీ అదృష్టమని అభ్యర్థులకు సోదాహరణగా వివరించారు. ఒక్క ఓటు.. గెలుపు ఓటములను నిర్ణయిస్తుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. టికెట్ రాని వారిని కూడా సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలంటూ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థలకు దిశానిర్దేశర చేశారు ముఖ్యమంత్రి. పదేళ్ల పాలనలో గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోయినా మన ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందించామని చెప్పుకొచ్చారు. పేదలకు సన్న బియ్యం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామని వివరించారు. మహిళా గ్రూపులకు సున్నా వడ్డీ రుణాలు అందించామని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించామన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలతోపాటు వాటి వల్ల చేకూరిన లబ్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మున్సిపల్ అభ్యర్థులకు స్పష్టం చేశారు.

# భగవంతుడిపైనా పగబట్టిన వైసిపి

(మొదటి పేజీ తరువాయి)

కలిసిందని చెప్పడం చాలా సున్నిత అంశమని పేర్కొన్నారు. మాట్లాడేటప్పుడు పర్యవసానాలు ఆలోచించే ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఐదేళ్లు తామే అధికారంలో ఉంటామని.. రాజకీయ లబ్ధి కోసం మాట్లాడాల్సిన అవసరం ఏముందని పవన్ ప్రశ్నించారు. భగవంతుడిపైనా వైసీపీ పగబట్టిందని ధ్వజమెత్తారు. అందరం ఏడు కొండలు అంటామని.. వైసీపీ వాళ్లు రెండు కొండలు అంటారని అన్నారు. వైసీపీ హయాంలో హిందూ మతంపై చాలా దాడులు జరిగాయని ఆరోపణలు చేశారు. రామతీర్థంలో శ్రీరామచంద్రుడి విగ్రహం ధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు. దుర్గమ్మ ఆలయంలో చోరీ జరిగితే.. ఇవి పోతే ఇంకొకటి కొందామన్నారని చెప్పుకొచ్చారు. అంతర్వేదిలో రథం కాలిపోతే ఎవరో పిచ్చివారు చేశారని చెప్పారన్నారు. నెయ్యి కల్తీ అంశంలో మతాల ప్రస్తావన లేదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 'తప్పు చేసి క్షమాపణ అడగకుండా మమ్మల్నే క్షమాపణ అడుగుతున్నారు. శ్రీవారి విషయంలో తప్పుచేసిన వారు నాశనమైపోతారు. సిట్ రిపోర్ట్ ఎక్కడా వైసీపీకి క్లీన్‌చిట్ ఇవ్వలేదన్నారు. రిపోర్ట్‌లో జంతువుల కొవ్వు ఉందని స్పష్టంగా ఉంది. భగవంతుడితో పెట్టుకున్నవారు సర్వనాశనం అయిపోతారు తప్ప బతికున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా చేసిన మహాపాపానికి దేవుడిని క్షమాపణ కోరుకోవాలి. భగవంతుడికి మోకరిల్లే వరకూ విషయాన్ని వదిలిపెట్టం. హిందూ ధర్మాన్ని కాపాడే విషయంలో చాలా స్పష్టంగా ఉన్నాం. కల్తీ లడ్డూ వ్యవహారం ముమ్మాటికీ తెలిసి చేసిన నేరం. 2022లోనే కల్తీ నిర్ధారణ అయ్యింది. అయినా అయోధ్యకు అవే కల్తీ లడ్డూలు పంపి మహాపాపానికి ఒడిగట్టారు' అని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. కల్తీ లడ్డూ వ్యవహారంలో కళ్ల ముందు ఎన్నో వాస్తవాలు కనిపిస్తుంటే మాట్లాడకపోవటం సబబు కాదని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 'అన్ని నివేదికలు.. ప్రసాదంలో వాడిన పదార్థాల్లో నెయ్యి లేదని నిర్ధారించాయి. ఎన్డీడీబీ జంతుకొవ్వు అవశేషాలు నిర్ధారిస్తే, తమ వద్ద అలాంటి పరీక్ష చేసే సామర్థ్యం లేదని ఎన్డీఆర్ఐ చెప్పింది. ప్రతీమాట భక్తుల మనోభావాలు, సెంటిమెంటును దృష్టిలో పెట్టుకునే మాట్లాడుతున్నాం. దేవుడి విషయాన్ని రాజకీయం చేయకూడదనే నిష్ఠతో వ్యవహరిస్తూ వస్తున్నాం. ప్రజలకు వాస్తవాలు చెప్పకుంటే అది ఇంకా పెద్ద తప్పు అవుతుందనే నిజాలు బయటపెడుతున్నాం. వైసీపీ హయాంలో పెద్దఎత్తున దేవాలయాలపై దాడులు జరిగితే ఎలాంటి చర్యలు తీసుకోలేదు' అని పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పదేళ్ల బిఆర్ఎస్ అభివృద్ధి... రెండేళ్ల కాంగ్రెస్ దోఖా పనులు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన విమర్శించారు. 'ఓవైపు అభివృద్ధి చేసిన బీఆర్ఎస్, మరోవైపు ఇచ్చిన హామీలు మరచిన కాంగ్రెస్, ఎప్పుడో ఒకసారి దేవుని పేరు చెప్పుకుని వచ్చే బీజేపీ పార్టీలు ఉన్నాయి. ఎవరికి ఓటు వేయ్యాలో మీరే నిర్ణయించుకోవాలి' అని కేటీఆర్ అన్నారు.ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన పోటీ గత పదేళ్లలో ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన బీఆర్ఎస్ పార్టీకి, గడిచిన రెండేళ్లలో ఉన్న సంక్షేమ పథకాలను ఎత్తివేసిన కాంగ్రెస్ పార్టీకి మధ్య ఉన్నదని కేటీఆర్ చెప్పారు. మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేస్తేనే తగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభమవుతాయని, ఆ దిశగా ఈ మున్సిపల్ ఎన్నికలతోనే కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకునే కార్యక్రమం ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీని గనుక ఈ మున్సిపల్ ఎన్నికల్లో నిలదీయకుంటే, ఇచ్చిన హామీల మోసంపైన ప్రశ్నించకుంటే, మరో మూడు సంవత్సరాల దాకా అంటే శాసనసభ ఎన్నికల వరకు ప్రజలకి ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే అధికారం, అవకాశం రాదని చెప్పారు. ఇప్పుడు గనుక ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేసేలా సురుకు పెట్టకుంటే కాంగ్రెస్ పార్టీ తన మోసాలను కొనసాగిస్తుందని అన్నారు. కాంగ్రెస్ వాళ్లు తులం బంగారం ఇస్తానన్నారు. కానీ, వాళ్లు ఉన్న పుస్తెలు ఎత్తుకు పోయే రకం. నాపై కోపంతో బతుకమ్మ చీరలు బంద్ చేశారు. నేతన్నల బతుకుదెరువుపై దెబ్బ కొట్టారు. దేవుని గుడి వద్ద ఉండి అడుక్కుతినేవారిలాగా, దేవుని పేరుతో ఓట్లడుక్కోవడానికి మాత్రమే బీజేపీ వారే వస్తారు. అలానే కాంగ్రెస్ కు ఓటేస్తే సిరిసిల్ల జిల్లాను తీసేస్తారు. తులం బంగారం వచ్చిన వారు కాంగ్రెస్ కు ఓటెయ్యండి, రానివారు బీఆర్ఎస్‌కు ఓటెయ్యండి. సిరిసిల్ల బతుకుదెరువు లేకుండా చేసినోడికి, గట్టి బుద్ధి చెప్పాలి' అని కేటీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక వార్డుల ప్రజలను, పట్టణ ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఇప్పటికే అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. మున్సిపల్ ఎన్నికల కోసం మరోసారి అబద్ధాలు చెబతోందని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మళ్లీ కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి ఓటువేస్తే.. మళ్లీ మోసపోవడం ఖాయం' అని కేటీఆర్ అన్నారు.

## మేడారంలో అత్యాచారం ఘటన అబద్ధం

(మొదటి పేజీ తరువాయి)

కమిటీ తేల్చి చెప్పింది. గురువారం మధ్యాహ్నం జాతీయ మహిళా కమిషన్ సభ్యులు డెలినా, కంచన్ కట్టర్ ఆధ్వర్యంలో విచారణ కమిటీ ములుగుకు చేరుకుంది. అనంతరం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ దివాకరం, ఎస్పీ రామ్‌నాథ్ కేకన్‌తో కమిటీ సమావేశమైంది. ఆ తర్వాత గ్యాంగ్ రేప్‌పై విచారణ చేపట్టింది. అలాగే ఈ ఘటన జరిగిందంటూ ఆరోపిస్తున్న ప్రదేశాన్ని సైతం కమిటీ సభ్యులతోపాటు జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించారు. ఈ జాతరలో ఎలాంటి గ్యాంగ్ రేప్ ఘటన జరగలేదని సదరు కమిటీ ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చింది. దాంతో పోలీసుల నుంచి లిఖిత పూర్వక నివేదిక వచ్చాక.. జాతీయ మహిళా కమిషన్‌కు ఈ ఎంక్వయిరీ కమిటీ.. రిపోర్టును అందించనుంది. మేడారంలో జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు సమ్మక్క-సారలమ్మ జాతర జరిగింది. ఈ జాతరలో బాలికపై సామూహిక అత్యాచారం జరిగిందంటూ సోషల్ మీడియాలో వార్త వైరల్ అయింది. మామిడితోటలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన పలువురు యువకులు వాష్ రూమ్‌కు వెళ్లిన బాలికపై అత్యాచారానికి పాల్పడినట్లు ప్రచారం జరిగింది. అనంతరం ఈ ఘటనకు కారణమైన యువకులు జంపన్నవాగు సమీపంలోని ఒక షాపులో దాక్కున్నారని.. వారిని పోలీసులు తీసుకువెళ్లినట్లు ఆ వార్త కథనంలో పేర్కొన్నారు.ఈ వార్తను ఇప్పటికే ములుగు ఎస్పీ రామ్‌నాథ్ సుధీర్ కేకర్ ఖండించారు. అలాంటి ఘటన ఏదీ చోటు చేసుకోలేదని స్పష్టం చేశారు. మరోవైపు ఈ ఘటనపై జాతీయ మహిళా కమిషన్ సీరియస్ అయింది. కమిషన్‌లోని సభ్యులతో విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ.. ములుగు వచ్చి వాస్తవ పరిస్థితులు పరిశీలించి.. కమిషన్‌కు నివేదిక అందజేయనుంది.

# మేఘాలయలో అక్రమ బొగ్గు తవ్వకాలు

**● పేలుడు ఘటనలో 16మంది దుర్మరణం**

**షిల్లాంగ్,ఫిబ్రవరి 5 :** మేఘాలయ రాష్ట్రంలో అక్రమ బొగ్గు తవ్వకాలు మరోసారి భారీ ప్రాణ నష్టానికి కారణమయ్యాయి. తూర్పు జైంతియా హిల్స్ జిల్లాలోని ఓ గనిలో బొగ్గు తవ్వుతుండగా భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి 16 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా.. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, రెస్క్యూ టీమ్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ గనిని అక్రమంగా నిర్వహిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే పేలుడికి గల కారణాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. మేఘాలయలో ర్యాట్ హోల్ మైనింగ్, అశాస్త్రీయ పద్ధతుల్లో తవ్వకాలు జరుపుతున్నారు. అయితే, ఈ తవ్వకాలను 2014 నుంచి జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఔఉ÷) నిషేధించింది. ర్యాట్ హోల్ అంటే.. సమాంతరంగా సన్నని గుంత తవ్వుతూ బొగ్గును బయటకు వెలికి తీసే పద్ధతి. సుమారు 3, 4 అడుగుల వెడల్పుతో ఈ గుంతలు ఉంటాయి. అచ్చం ఎలుకలు బొరియలు తవ్వినట్టుగా ఉంటాయి కాబట్టి దీనికి 'ర్యాట్ హోల్ మైనింగ్' అనే పేరు వచ్చింది. ఇటీవల ఈ తవ్వకాలపై ఎన్జీటీ నిషేధాన్ని సుప్రీంకోర్టు కూడా సమర్థించింది.

# అందుబాటులోకి భారత్ ట్యాక్సీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5 :** ప్రైవేటురంగ ట్యాక్సీ సంస్థలు ఓలా, ఉబర్, ర్యాపిడోకు పోటీగా కేంద్ర ప్రభుత్వం భారత్ ట్యాక్సీ పేరిట కొత్త యాప్‌ను తీసుకొచ్చింది. కేంద్రమంత్రి అమిత్ షా గురువారం ఈ యాప్‌ను ప్రారంభించారు. ప్రయోగాత్మకంగా చేపట్టిన సేవలు విజయవంతమైన నేపథ్యంలో ఎట్టకేలకు అందుబాటులోకి తెచ్చారు. తొలుత ఢిల్లీ-రాజధాని ప్రాంతం, గుజరాత్ రాష్ట్రాల్లో సేవలు లభిస్తాయి. రాబోయే మూడేళ్లలో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, ద్వారక నుంచి కామాఖ్య వరకు భారత్ ట్యాక్సీ సేవలను తీసుకొస్తామని అమిత్‌షా పేర్కొన్నారు. ఇందులో లాభాలు డ్రైవర్లకే వెళతాయని చెప్పారు. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా కార్లు, త్రీవీలర్లు, టూవీలర్లు బుక్ చేసుకోవచ్చని తెలిపారు. దేశంలో క్యాబ్ బుకింగ్ సేవల్లో ఉబర్, ఓలా, ర్యాపిడో వంటి సంస్థలు కీలక భూమిక పోషిస్తున్నాయి. డ్రైవర్ల నుంచి ఆయా సంస్థలు కొంతమొత్తం కమిషన్‌గా వసూలు చేస్తున్నాయి. వారి శ్రమను ఆయా కంపెనీలు దోచుకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మల్టీ స్టేట్ కోపరేటివ్ సొసైటీస్ యాక్ట్ కింద 2025 జూన్ 5న 'భారత్ ట్యాక్సీ'కి కేంద్రం రూపకల్పన చేసింది. జీరో కమిషన్, సర్జ్‌ప్రైసింగ్ లేని విధానం, డ్రైవర్లకు లాభాలు పంచిపెట్టడం దీని ముఖ్య ఉద్దేశం. ఢిల్లీ-ఎన్‌సీఆర్, గుజరాత్‌లో డిసెంబర్ 2 నుంచి ప్రయోగాత్మకంగా సేవలందిస్తున్నారు. ఇప్పటి వరకు 3 లక్షల డ్రైవర్లు ఇందులో చేరగా.. లక్ష మంది యూజర్లు రిజిస్టర్ అయ్యారు. రోజుకు 10 వేల రైడ్లు జరిగాయి. సుమారు రూ.10 కోట్లను డ్రైవర్లకు లాభాలుగా అందినట్లు కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ పేర్కొంది. డ్రైవర్లకు 'సారథి' పేరిట ఆరోగ్య, ప్రమాద బీమా, రిటైర్మెంట్ సేవింగ్స్ కూడా లభిస్తాయి.

# గ్రూప్-1 ఉద్యోగులకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

చేస్తూ చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది. గతంలో.. గ్రూప్ 1 నియామకాలపై విచారణ చేపట్టిన సింగిల్ బెంచ్ ధర్మాసనం.. జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. అలాగే మెయిన్స్ పరీక్ష జవాబు పత్రాలను పునః మూల్యాంకనం చేయాలని నాడు న్యాయమూర్తి ఆదేశించారు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ టీజీపీఎస్సీతో పాటు ఇప్పటికే ఎంపికైన అభ్యర్థులు హైకోర్టులో పిల్ వేశారు.ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి.. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. తుది తీర్పునకు లోబడి గ్రూప్ 1 నియామకాలు చేపట్టవచ్చని ఇప్పటికే గతంలో ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. ఆ ఉత్తర్వుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసింది.

# బిజెపిని గెలిపిస్తే దండిగా నిధులు

**కరీంనగర్,ఫిబ్రవరి 5:**మున్సిపాలిటీల్లో బిజెపిని గెలిపిస్తే నిధుల వరద పారిస్తానని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మున్సిపాలిటీలకు వచ్చేది కేంద్ర నిధులేనని అన్నారు. గ్రామ పంచాయతీలకు ఇప్పటికే కేంద్రం రూ.259 కోట్లు విడుదల చేసిందని, మున్సిపల్ ఎన్నికల్లో భాజపాని గెలిపిస్తే మొదటి విడతగా తెలంగాణకు రూ.500 కోట్లు తీసుకొస్తామని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. హుజూరాబాద్ సూపర్ బజార్ చౌరస్తాలో గురువారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కేంద్రం నుంచి అభివృద్ధి పనుల కోసం రూ.వందల కోట్లు తీసుకొచ్చాం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని పరికరాలు తీసుకొస్తే రాష్ట్ర ప్రభుత్వం సరైన సిబ్బందిని నియమించట్లేదు. గత పదేళ్ల నుంచి హుజూరాబాద్ అభివృద్ధి చెందలేదు. కాంగ్రెస్‌గతంలో ఇచ్చిన హామీలు అమలు నెరవేర్చిందా? ఈ ప్రభుత్వం హుజూరాబాద్ మున్సిపల్ అభివృద్ధికి ఒక్కపైసా ఇవ్వలేదు. ఈ ఎన్నికల్లో భాజపాను గెలిపిస్తే ఇక్కడ మినీ స్టేడియం నిర్మిస్తాం. కాంగ్రెస్‌ను గెలిపిస్తే అన్ని ట్యాక్సులు పెంచుతారు. మేం దిల్లీ నుంచి నిధులు తీసుకొచ్చి హుజూరాబాద్‌ను అభివృద్ధి చేయిస్తామని కేంద్ర మంత్రి బండి అన్నారు.

# పన్నెండేళ్లుగా తెలంగాణాలో బానిస ప్రభుత్వాలు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ..ప్రభుత్వ భూములను విక్రయించడం అభివృద్దా? అంటూ ఈ రెండు పార్టీల నేతలను సూటిగా ప్రశ్నించారు. మద్యం, డ్రగ్స్‌తో కుటుంబాలు పతనం అవుతున్నా.. ఈ ప్రభుత్వానికి కావాల్సింది మాత్రం ఆర్థిక వనరులేనని కేంద్ర మంత్రి అన్నారు. భూములు అమ్మాలి.. అప్పులు చేయాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. అవినీతి, దోపిడి ప్రభుత్వమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభివర్ణించారు. వీధి దీపాలు వెలిగించేందుకు డబ్బులు లేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని వ్యంగ్యంగా అన్నారు. పని చేసే పార్టీలకే ఓటు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఐదు డీఏలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయంటూ కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఇదా ప్రజా ప్రభుత్వమా.. పని చేసే ప్రభుత్వమా? సమాధానం చెప్పాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. పని చేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. పొరుగునున్న ఆంధ్రప్రదేశ్‌లో అనేక విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో ఎందుకు లేవని ఆయన రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీశారు. గత పదేళ్లు ఏమీ చేశారంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం.. కాంగ్రెస్ పార్టీకి బంగారు బాతు అయిందన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా.. ఇక్కడి నుంచే నగదు పంపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగుల బెనిఫిట్స్ మాత్రం ఇవ్వరన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఆర్ఆర్ ట్యాక్స్‌తో వ్యాపారస్తులు భయపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మున్సిపాలిటీలకు ఎంత నగదు ఇచ్చారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని బల్లగుద్దీ మరి ప్రశ్నించారు. ఫిక్స్‌డ్ రేట్స్.. వన్ టైమ్ పేమెంట్‌ను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పక్కగా కొనసాగిస్తుందని విమర్శించారు. గత 26 నెలల్లో ఏమీ చేసిందో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇంటి అల్లుడి ఫోన్ ట్యాపింగ్ చేసిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏమీ పీకారని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బాషలో అడుగుతున్నా నన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళారని కేంద్ర మంత్రి

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# అవినీతి పార్టీ బీఆర్ఎస్ కేసీఆర్ బిడ్డనే స్వయంగా చెబుతున్నది



**మెదక్:** బీఆర్ఎస్ అవినీతి పార్టీ అని కేసీఆర్ బిడ్డ కవితనే చెబుతున్నదని కార్మికశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి వివేక్‌వెంకటస్వామివిమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో మిషన్ భగీరథ పేరిట రూ.65 వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. మెదక్, రామాయంపేట, నర్సాపూర్‌లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్ర రూ. 8లక్షల కోట్ల అప్పులు ప్రజల నెత్తిన రుద్దారని, వడ్డీలకే ప్రతీ నెల రూ. 5వేల కోట్ల వడ్డీ కడుతున్నామని తెలిపారు.ప్రజలకు ఏమీ చేయకపోయినా వారి పార్టీకి మాత్రం రూ. వేయి కోట్ల డిపాజిట్లు సేకరించారని, బీఆర్ఎస్ నేతలు కూడా ఒక్కొక్కరు రూ. వందల కోట్లు సంపాదించుకున్నారని ఆరోపించారు. హైదరాబాద్ చుట్టూ 20వేల ఎకరాల భూమిని ఆక్రమించారని విమర్శించారు. కేసీఆర్ ప్రజాధనాన్ని మూడు నియోజకవర్గాల్లోనే ఖర్చు చేశారని, కానీ తాము మాత్రం రాష్ట్రమంతటా సమానంగా అభివృద్ధి చేస్తునన్నామని చెప్పారు. పదేళ్లుగా డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని ప్రజలను బీఆర్ఎస్ పార్టీ మభ్య పెట్టిందని, తాము అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తున్నామని చెప్పారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏడుపాయలకు సీఎం రాలేదని.. తాము మాత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తీసుకొచ్చి రూ. 35 కోట్లు నిధులు మంజూరు చేయించామని చెప్పారు. మెదక్ సీఎ?సఐ చర్చికి సీఎంను తీసుకొచ్చి రూ. 29.30 కోట్లు ఇప్పించామని గుర్తుచేశారు. రోహిత్‌రావు ఎమ్మెల్యేగా గెలిచాక ఇప్పటి వరకు రూ.2వేల కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు

# ఫర్టిలైజర్ యాప్‌లో యూరియా ఇలా బుక్ చేసుకోండి

**హైదరాబాద్:** ఖరీఫ్ సీజన్ వచ్చిందంటే రైతులకు ప్రధానంగా వచ్చేది యూరియా సమస్య. గత కొన్ని సంవత్సరాలుగా యూరియా కోసం రైతులు పడిన అవస్థలు వర్ణనాతీతం. తెల్లవారుజామునే దుకాణాల వద్ద బారులు తీరడం, గంటల తరబడి ఎదురు చూడటం, చివరకు యూరియా దొరకక నిరాశగా ఇంటికి తిరిగి వెళ్లడం వంటి పరిస్థితులు రైతులను తీవ్రంగా వేధించాయి. ఈ నేపథ్యంలో ఈసారి అలాంటి సమస్యలు తలెత్తకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రైతులకు సులభంగా యూరియా అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో 'ఫర్టిలైజర్ యాప్'ను ప్రవేశపెట్టింది.ఎక్కడ ఉన్నా యూరియా బుకింగ్ సౌకర్యం : ఫర్టిలైజర్ యాప్ ద్వారా రైతులు ఎక్కడ ఉన్నా సరే యూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పించారు. గ్రామాల్లోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో ఉన్న రైతులు కూడా తమ మొబైల్ ఫోన్ ద్వారానే బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించారు. స్మార్ట్‌ఫోన్ లేని రైతుల కోసం సాధారణ ఫోన్‌కు వచ్చే ఎస్ఎంఎస్ విధానాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనివల్ల ప్రతి రైతుకూ సమాన అవకాశం లభిస్తోంది.రిజిస్ట్రేషన్ విధానం చాలా సులువు : యాప్‌ను ఓపెన్ చేసిన తర్వాత రైతులు తమ



వివరాలతో లాగిన్ కావాలి. భూమి ఉన్న రైతులు పట్టాదారు పాస్ పుస్తకం నంబర్‌ను, భూమిలేని లేదా కౌలు రైతులు ఆధార్ నంబర్‌ను ఉపయోగించి నమోదు చేసుకోవచ్చు. వివరాలు నమోదు చేసిన వెంటనే రైతు చరవాణికి ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీ ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తి చేయవచ్చు. ఈ ప్రక్రియ చాలా సులభంగా ఉండటంతో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనాల్సిన అవసరం లేదుభూమి ఉన్న జిల్లాలోనే బుకింగ్ తప్పనిసరి : ఈ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకునే రైతులు తప్పనిసరిగా తమ సాగు భూమి ఉన్న జిల్లా నుంచే బుకింగ్ చేయాలి. ఒకసారి యూరియా తీసుకున్న రైతుకు మరోసారి బుకింగ్ చేసుకునే అవకాశం 15 రోజులు తర్వాతే లభిస్తుంది. బుక్ చేసుకున్న తర్వాత 48 గంటల్లోపు యూరియా బస్తాలను తీసుకోవాలి. నిర్ణీత సమయంలో తీసుకోకపోతే ఆ రైతు పేరు జాబితా నుంచి తొలగించబడుతుంది. అప్పుడు మళ్లీ కొత్తగా బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది.మొబైల్ నంబర్ మారితే ఏఈఓల సహాయం : కొంతమంది రైతులు ఫోన్ నంబర్ మారిన సందర్భాల్లో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. అలాంటి వారు తమ కొత్త మొబైల్ నంబర్‌తో సమీపంలోని వ్యవసాయ విస్తరణాధికారులు (ఏఈఓలు) వద్దకు వెళ్లి వివరాలు మార్చుకోవాలి. గ్రామాల్లో ఏఈఓలు ఇంటింటికి వెళ్లి రైతులకు ఫర్టిలైజర్ యాప్ వాడకంపై అవగాహన కల్పిస్తున్నారు. దీంతో రైతులు టెక్నాలజీని సులభంగా ఉపయోగించగలుగుతున్నారు.

# గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు హైకోర్టులో ఊరట - సింగిల్ జడ్జి తీర్పు రద్దు

**హైదరాబాద్,** గ్రూప్-1 కొలువులకు ఎంపికైన అభ్యర్థులకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. నియా మకాలపై సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సీజే ధర్మాసనం రద్దు చేసింది. గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ గతంలో సింగిల్ జడ్జి తీర్పును వెలువరించారు. మెయిన్స్ జవాబు పత్రాలు పునర్‌మూల్యాంకనం చేయాలని గత ంలో పేర్కొన్నారు. సింగిల్ జడ్జి ఆదేశాలపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ), ఎంపికైన అభ్యర్థులు అప్పీల్ చేశారు. దీనిపై విచారణ చేపట్టిన సీజే ధర్మాసనం తాజాగా తీర్పును వెలువరించింది. గ్రూప్-1 ఉద్యోగా లకు ఎంపికైన 562 మందికి ఇప్పటికే ప్రభు త్వం నియామక పత్రాలను అందజేసింది.ఇవీ కేసు పూర్వపరాలు : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) 2024 ఫిబ్రవరిలో గ్రూప్-1లో 563 పోస్టుల భర్తీకి నోటిఫికేష న్‌ను జారీ చేసింది.




2024 అక్టోబరు 21వ తేదీ నుంచి 27 వరకు ప్రధాన పరీక్షలు(మెయిన్స్) జరిగాయి. మార్చి 30న ప్రధాన పరీక్షలో అన్ని పేపర్లకు హాజరైన 21,085 మంది అభ్యర్థుల మార్కులను టీజీపీఎస్సీ ప్రకటించింది. అర్హత పరీక్ష ఇంగ్లీష్‌తో పాటు ప్రధాన పరీక్షలైన ఆరు పేపర్ల మార్కులను వెల్లడించింది.అయితే టీజీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్‌లో జవాబు పత్రాల మూల్యాంకనం, ఎగ్జామ్ సెంటర్ల కేటాయి ంపులో అవకతవకలు, తెలుగు మాధ్యమంలో జవాబులు రాసిన వారికి అన్యాయం జరిగి ందంటూ పలువురు అభ్యర్థులు కొద్ది రోజుల క్రితం హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్లపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు సుదీర్ఘ విచారణ చేపట్టి తీర్పును వెలువరించారు. ఆన్సర్ పేపర్లు దిద్దిన వారిలో ఎక్కువ మందికి తెలంగాణ చరిత్రపై అవగాహన లేదని, దానివ ల్ల మార్కుల కేటాయింపులో అన్యాయం జరిగిం దని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు హైకో ర్టులో వాదనలు వినిపించారు. సబ్జెక్ట్ నిపుణు లతోనే జవాబు పత్రాల మూల్యాంకనం జరిగిందని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరఫు న్యాయవాది న్యాయస్థానానికి తెలిపారు.

# నాలుగు వారాల్లో టీజీ డీజీపీ నియామకం పూర్తిచేయండి.యూపీఎస్సీకి సుప్రీంకోర్టు ఆర్డర్

**హైదరాబాద్ :** నాలుగు వారాల్లోగా తెలంగాణకు పూర్తిస్థాయి డీజీపీ నియామకం పూర్తిచేయాలని యుపీఎస్సీకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసింది. డీజీపీ నియామకానికి యూపీఎస్సీ అత్యవసరంగా సిఫార్సులు చేయాల్సిందేనని ఆదేశించింది. అర్హత కలిగిన అధికారుల జోన్ ఆఫ్ కన్సిడరేషన్‌లో వారి పరస్పర ప్రతిభ (ఇంటర్-సే మెరిట్) ఆధారంగా ఎంపిక జరగాలని పేర్కొంది. ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి యూపీఎస్సీకి అదనంగా నాలుగు వారాల గడువు ఇస్తున్నట్లు తెలిపింది.తెలంగాణ ఒక్కటే కాదని, ప్రకాష్ సింగ్ తీర్పును పట్టించుకోకుండా డీజీపీ నియామకానికి ప్రతిపాదనలు పంపని రాష్ట్రాలు మరికొన్ని ఉన్నాయని సుప్రీంకోర్టు పేర్కొంది. రెగ్యులర్ డీజీపీ స్థానంలో



యాక్టింగ్ లేదా అడ్హాక్ డీజీపీలను నియమించే విధానం పెరిగిందని, దాంతో ఆలస్యంవల్ల అర్హత కలిగిన సీనియర్ అధికారులకు అన్యాయం జరుగుతోందని అభిప్రాయపడింది. డీజీపీ నియామకానికి సంబంధించి రాష్ట్రాలు సమయానికి ప్రతిపాదనలు పంపేలా వారికి లేఖ రాసేందుకు యూపీఎస్సీకి అధికారం ఇస్తున్నామని తెలిపిందిరాష్ట్రాలు స్పందించకపోతే ప్రకాష్ సింగ్ కేసులో యూపీఎస్సీ దరఖాస్తు దాఖలు చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అవసరమైతే సంబంధిత రాష్ట్రాలపై బాధ్యత, జవాబుదారీతనంపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను కొంత మేరకు సవరించింది.

# పుట్టు అజ్ఞానులకు జ్ఞానం పెరగదు రేవంత్‌రెడ్డే ఎగ్జాంపుల్

**హైదరాబాద్ :** పుట్టుకతో అజ్ఞానం ఉంటే జ్ఞానం పెరగదని, అందుకు రేవంత్‌రెడ్డే ఉదాహరణ అని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. మిర్యాలగూడ సభలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్తే అందరికీ జ్ఞానం పెరుగుతదని, కానీ రేవంత్‌రెడ్డికి ఉన్న జ్ఞానం పోయిందని అన్నారు. సీఎం స్థాయికి తగ్గట్టుగా కాకుండా దిగజారి మాట్లాడు తున్నాడని విమర్శించారు.రేవంత్‌రెడ్డి సమస్యల మీద మాట్లాడకుండా బూతులు వల్లెవేస్తున్నడని, ప్రజలకు ఎం చేస్తాడో చెప్పకుండా అర్థంలేని ఆరోపణలు చేయడం సరికాదని జగదీష్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ చేసిన మోసాలను కప్పిపుచ్చేలా రేవంత్ రోత మాటలు మాట్లాడుతున్నారని, గాంధీలా ఆమరణదీక్ష చేసి తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌ను స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీతో పోలుస్తూ తెలంగాణ ప్రజలు జాతిపిత అంటున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డికి గతంలో చంద్రబాబు, ఇప్పుడు సోనియా జాతిపితలని, భవిష్యత్తులో మోడీ కూడా జాతిపిత అవుతారేమోనని ఎద్దేవా చేశారు.'రేవంత్ అజ్ఞానంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడు. నల్గొండ జిల్లా




పర్యటనలో నిబంధనలకు వ్యతిరేకంగా రేవంత్ శంకుస్థాపనలు చేశాడు. సీఎం జిల్లాకు వస్తే ఏదో ప్రకటిస్తారని ప్రజలు ఆశిస్తారు. కానీ స్థాయి పెరిగినా అవే బూతులు. అర్థంలేని ఆరోప ణలు. సీఎం గా రెండేళ్లు గడిచినా రోజురోజుకు సంస్కారహీనత పెరిగిపోతుంది. ఉన్న సమస్యలను పక్కనపెట్టి ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నడు. కాంగ్రెస్ సభల్లో ఆయన రోత మాటలతో దీ=ా కు మరింత బలం పెరుగుతున్నది. కాంగ్రెస్ ది బాగుచేసే పనికాదు చెడగొట్టే పనే' అని జగదీష్‌రెడ్డి విమర్శిం చారు.'కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధిని ఆగం చేస్తున్నరు. అభివృద్ధితోపాటు పదేండ్లలో పెంచిన పచ్చదనాన్ని ఎండబెడుతున్నారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోయింద్రు. మోసపోతే గోసపడతామని కేసీఆర్ ఎన్నోసార్లు చెప్పిండు. కాంగ్రెస్ మాయగాళ్ళను నమ్మినందుకు నట్టేట ముంచింద్రు. మరోసారి మోసపోకుండా జాగ్రత్త పడాలి. మున్సిపల్ ఎన్నికల్లో అరాచక కాంగ్రెస్‌ను ఓడించాలి. అభివృద్ధికి కేరాఫ్‌గా ఉన్న దీ=ా పార్టీ అభ్యర్థులకు పట్టంకట్టాలి. సూర్యాపేట మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరడం ఖాయం' అని ధీమా వ్యక్తంచేశారు.

# గ్రామ పంచాయతీలకు గుడ్ న్యూస్

**హైదరాబాద్, ఫిబ్రవరి5 :** తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. 15వ ఆర్థిక సంఘం(నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో తొలి విడతగా రూ.259.36 కోట్లు విడుదలయ్యాయి. కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవ చూపి.. కేంద్ర ఆర్థిక శాఖతో సంప్రదింపులు జరపడంతో ఈ నిధుల విడుదలకు మార్గం సుగమమైంది.నిధుల కొరతతో ఇబ్బంది పడుతున్న గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఈ నిధులు కొత్త ఊపిరి పోయనున్నాయి. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తి కావడం, నూతన పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టడంతో సాంకేతిక అడ్డంకులు తొలగిపోయాయి. గతంలో పంచాయతీల పదవీ కాలం ముగిసినా ఎన్నికలు నిర్వహించకపోవడంతో నిధుల విడుదలను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది.కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. ఎన్నికైన ప్రజాప్రతినిధులు(సర్పంచ్‌లు) ఉంటేనే ఈ నిధులను నేరుగా పంచాయతీ ఖాతాల్లోకి బదిలీ చేస్తారు. ఇటీవల ఎన్నికలు ముగియడంతో ఈ ప్రక్రియ పూర్తయింది. పంచాయతీలకు అందిన ఈ నిధులను ప్రధానంగా మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా అవసరాల కోసం రాష్ట్ర సర్కార్ ఖర్చు చేయనుంది.




# హైదరాబాద్‌లో మరో అగ్నిప్రమాదం ఉమెన్స్ హాస్టల్లో చెలరేగిన మంటలు

**హైదరాబాద్, ఫిబ్రవరి5 :** ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్‌లో గల ఓ ఉమెన్స్ హాస్టల్లో గురువారం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై స్థానికులు అగ్నిమాపక అధికారులు, పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అదృష్టవశాత్తూ ప్రమాద సమయంలో ఆ వసతి గృహంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.షార్ట్ సర్క్యూట్ వల్ల.?పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీనగర్‌లోని సుధామ పీజీ అకామడేషన్ ఫర్ ఉమెన్స్ హాస్టల్లో అగ్నిప్రమాదం జరిగింది. హాస్టల్‌లో ఉన్న యువతులంతా.. విధులు, కాలేజీలకు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఒకవేళ రాత్రి సమయంలో లేదా విద్యార్థులున్న సమయంలో ఈ ఘటన జరిగి ఉంటే పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ అగ్నిప్రమాదం షార్ట్ సర్క్యూట్ వల్ల సంభవించి ఉండవచ్చని పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది భావిస్తున్నారు.రంగంలోకి అగ్నిమాపక, హైడ్రా సిబ్బంది. మంటలు వేగంగా వ్యాపించడంతో స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న మూడు ఫైర్ ఇంజిన్లు.. మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాయి. అగ్నిమాపక సిబ్బందితో పాటు హైడ్రా( బృందాలు కూడా సహాయక చర్యల్లో పాల్గొని మంటలు పక్క భవనాలకు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకున్నాయి. నగరంలోని పీజీ హాస్టళ్లలో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండటానికి పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచనలు చేశారు. పాత పీజీ హాస్టళ్లలో ఎలక్ట్రికల్ వైరింగ్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయించాలని అన్నారు. ప్రతి అంతస్తులో ఫైర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉంచాలని కోరారు. షార్ట్ సర్క్యూట్ జరిగినప్పుడు ఎలా స్పందించాలో హాస్టల్ విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ముషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆస్తి నష్టం ఎంత జరిగిందనే దానిపై అధికారులు అంచనా వేస్తున్నారు.




# అడ్వకేట్ స్వప్న హత్య కేసులో కీలక పురోగతి వెలుగులోకి సంచలన విషయాలు

**చేవెళ్ల, ఫిబ్రవరి5 :** చేవెళ్ల కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాది గోటికె స్వప్న హత్య కేసును పోలీసులు ఛేదించారు. అత్యంత పాశవికంగా జరిగిన ఈ హత్యకు సొంత అన్నయ్యే సూత్రధారి అని తేలడం స్థానికంగా కలకలం రేపింది. ఆస్తి కోసం తోడబుట్టిన బంధాన్ని మర్చిపోయి చేసిన ఈ హత్య మొయినాబాద్ ప్రాంతంలో సంచలనంగా మారింది. పోలీసులు.. నిందితులను రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ వెల్లడించారు.ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా వీరికి కఠిన శిక్ష పడేలా చూస్తామని డీసీపీ యోగేశ్ తెలిపారు. ఇది పూర్తిగా ప్లాన్ చేసి చేసిన హత్య అని.. భూ వివాదమే ఈ హత్యకు ప్రధాన కారణమని ఆయన వెల్లడించారు. నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, అన్ని ఆధారాలు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. పోలీసుల విచారణలో సర్వే నంబర్ 339లోని 4 ఎకరాల భూమిపై ఉన్న వివాదమే ఈ హత్యకు కారణమని తేలిందని అన్నారు. భూమి సర్వే విషయంలో స్వప్న, రాజు మధ్య తీవ్ర విభేదాలు నెలకొన్నాయని చేవెళ్ల డీసీపీ తెలిపారు. ఆ భూమిని తన పేరిట మార్చుకోవాలని లేదా సొంతం చేసుకోవాలని స్వప్న సోదరుడు రాజు పథకం వేశాడు. ఈ క్రమంలో చెల్లెలు అడ్డుగా ఉందని భావించి ఆమెను అంతమొందించాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలోనే హత్యకు పాల్పడ్డాడు.



# పాలన చేతకాని రేవంత్ పథకాల అమలులో చరిత్ర సృష్టించిన కేసీఆర్



**మహబూబ్ నగర్ :** అధికారం కోసం అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన రేవంత్ కు పాలన చేతకావడం లేదని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విమర్శించారు. పెబ్బేరు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 1, 3, 4, 5, 6 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు కరుణశ్రీ,శంకర్ నాయుడు, పవిత్ర, అనురాధ, గోపిబాబు తరపున విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. తెలంగాణను అభివృద్ధిలో పరుగులు పెట్టించి సంక్షేమ పథకాల అమలులో కేసీఆర్ చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో పెబ్బేరు పట్టణాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపామని తెలిపారు. ఆంధ్రోళ్ల వెకిలి చేష్టలు,అవమానాలు ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని కొనియాడారు.రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి , కేసీఆర్ కిట్టు, కంటివెలుగు, బతుకమ్మ చీరలు,ఆసరా పింఛన్లు విద్యార్థులకు విద్యా బరోసా అందించి సంక్షేమంలో ,అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని వెల్లడించారు. అందుకే మరోసారి ముఖ్యమంత్రి కావాలంటే మున్సిపల్ ఎన్నికలలో విజయం నాంది కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమములో సమన్వయ కర్తలు లక్ష్మారెడ్డి, కర్రీస్వామి, దిలీప్ రెడ్డి, వనం రాములు, రాజశేఖర్, వడ్డే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# కాంగ్రెస్‌కు 'అనంత' కంచుకోట

- పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల




**అనంతపురం:** కాంగ్రెస్ పార్టీకి అనంతపురం జిల్లా దశాబ్దాల కాలం కంచుకోటగా ఉన్నిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల( అన్నారు. ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర కోసం ఆమె సోమవారం నుంచి బుధవారం వరకూ ఉమ్మడి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దాదా గాంధీ ఆధ్వర్యంలో షర్మిలను బుధవారం ఘనంగా సన్మానించారు.తన యాత్రతో పార్టీకి పునర్వైభవం వస్తుందని అన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడం తనకు ఉత్తేజాన్ని ఇస్తోందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే శంకర్, నాయకులు గాజుల వాసు, రామ్‌చరణ్ యాదవ్, ప్రసాద్ రెడ్డి, నరసింహా రెడ్డి, కృష్ణ, మోదిన్ బాషా, షఫి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వివేకా హత్య కేసు సీబీఐ తుది దర్యాప్తు పూర్తి సుప్రీంకోర్టులో విచారణ



**ఢిల్లీ, ఫిబ్రవరి5 :** రాష్ట్ర మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు( దర్యాప్తులో సుప్రీంకోర్టులో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసు సర్వోన్నత న్యాయస్థానంలో గురువారం విచారణకు రాగా.. దర్యాప్తు పూర్తైందని సీబీఐ బృందం.. సుప్రీంకోర్టుకు స్పష్టం చేసింది. అయితే ట్రయల్ కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు కొన్ని సాంకేతిక అంశాలపై తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నామని సీబీఐ అధికారులు ధర్మాసనానికి వివరించారు. ఈ కేసును విచారించిన ధర్మాసనం.. దర్యాప్తు సంస్థకు కొన్ని కీలక సూచనలు చేసింది. ఒకవేళ ఈ కేసులో ఇంకా ఎవరినైనా కొత్తగా విచారించాల్సిన అవసరముంటే.. కచ్చితంగా ముందస్తు అనుమతి పొందాలని ఆదేశించింది. దర్యాప్తు ప్రక్రియలో జాప్యం లేకుండా నిబంధనల ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించింది.సునీతారెడ్డి విన్నపం.ఈ కేసు విచారణ సమయంలో వివేకా కుమార్తె సునీతారెడ్డి తరపు న్యాయవాది ఒక విన్నపం చేశారు. సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ లూథ్రా ఈ కేసులో వాదనలు వినిపిస్తారని, ఆయన వచ్చేంత వరకూ విచారణను కాసేపు ఆపాలని కోరారు. దీనిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. విచారణను మరికాసేపటికి వాయిదా వేసింది. కాసేపట్లో ప్రారంభం కాబోయే విచారణలో లూథ్రా దర్యాప్తులో ఉన్న లోపాలు లేదా తదుపరి విచారణ అవశ్యకతపై పాయింట్లు లేవనెత్తే అవకాశం ఉంది.

# ఆలయాల్లో రద్దీని నియంత్రించండి



**అమరావతి, ఫిబ్రవరి 4 :** మహాశివరాత్రి, కార్తీకమాసంతోపాటు ఇతర పర్వ, పవిత్ర దినాల్లో దేవాలయాల్లో భక్తుల రద్దీ నియంత్రణపై దేవదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేశారు. వీటిని బుధవారం రాష్ట్రంలోని ఆలయాల ఈవోలకు పంపించారు. కార్తీక మాసం, ఆదివారం, సోమవారం, పౌర్ణమి, ఏకాదశి వంటి పర్వదినాల్లో భక్తుల రద్దీ అధి కంగా , ఈ రద్దీ నియంత్రణతోపాటు త్వరగాదర్శనం కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు.

# వైసీపీ అధికారంలోకి వస్తే మీ పరిస్థితి ఏంటో ఊహించుకోండి

**గుంటూరు :** ఏపీ సీఎం చంద్రబాబు రెడ్ బుక్‌తో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు గాడి తప్పి, జంగిల్ రాజ్‌లా మారిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మీ పరిస్థితి ఏంటో ఆలోచించుకోవాలని హెచ్చరించారు.ఇటీవల గుంటూరులో మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై టీడీపీ మూకల దాడి, అంబటి రాంబాబు అరెస్టు వ్యవహారం తరువాత బుధవారం అంబటి కుటుంబాన్ని జగన్ పరామర్శించి



ఓదార్చారు.ఈ సందర్భంగా ధ్వంసమైన ఇంటి వస్తువులను, కార్లను పరిశీలించారు. అనంతరం అంబటి గారి కుటుంబ సభ్యులతో మాట్లాడి అధైర్యపడొద్దని, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారుకేంద్రానికి సంబంధించిన ఎన్‌డీడీబీ , ఎన్‌డీఆర్‌ఐ ల్యాబ్‌లే తిరుమల లడ్డూ నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని రిపోర్టులు ఇచ్చాక కూడా మళ్లీ అవే అబద్ధాలు చెబుతున్నారని దుయ్యబట్టారు. లడ్డూ పై తిరుమల ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారని, బాబుకు దేవుడంటే భక్తి, భయం రెండూ లేవని వ్యాఖ్యనించారు. అంబటిపై దాడిలో పోలీసుల కుట్ర కూడా దాగి ఉందని ఆరోపించారు.

# సిట్ రిపోర్ట్‌లో జంతువుల కొవ్వు ఉందని స్పష్టంగా ఉంది: పవన్

**అమరావతి, ఫిబ్రవరి5 :** తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ విషయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కీలక వ్యాఖ్యలు చేశారు. సున్నిత అంశంపై చాల ఆలోచించి మాట్లాడాలని తెలిపారు. చీఈఈదీ నివేదికను సీఎం చంద్రబాబు తమకు చదివి వినిపించారని ప్రస్తావించారు. జంతువుల కొవ్వు కలిసిందని చెప్పడం చాలా సున్నిత అంశమని పేర్కొన్నారు. మాట్లాడేటప్పుడు పర్యవసానాలు ఆలోచించే ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు.వైసీపీ హయాంలో హిందూ మతంపై దాడులు.గురువారం.. అమరావతి సచివాలయంలోని తన ఛాంబర్‌లో మీడియాతో మాట్లాడిన పవన్.. ఐదేళ్లు తామే అధికారులంలో ఉంటామని.. రాజకీయలబ్ధి కోసం మాట్లాడాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. వైసీపీ.. భగవంతుడిపై పగబట్టిందని ధ్వజమెత్తారు. అందరం ఏడు కొండలు అంటామని.. వైసీపీ వాళ్లు రెండు కొండలు అంటారని అన్నారు. వైసీపీ హయాంలో హిందూ మతంపై చాలా దాడులు జరిగాయని ఆరోపణలు చేశారు. రామతీర్థంలో శ్రీరామచంద్రుడి విగ్రహం ధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు. దుర్గమ్మ ఆలయంలో చోరీ జరిగితే.. ఇవి పోతే ఇంకొకటి కొందామన్నారని గుర్తుచేశారు. అంతర్వేదిలో రథం కాలిపోతే ఎవరో పిచ్చివారు చేశారని చెప్పారన్నారు.మతాల ప్రస్తావన లేదు.నెయ్యి కల్తీ అంశంలో మతాల ప్రస్తావన లేదని




పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 'తప్పు చేసి క్షమాపణ అడగకుండా మమ్మల్నే క్షమాపణ అడుగుతున్నారు. శ్రీవారి విషయంలో తప్పుచేసిన వారు నాశనమైపోతారు. సిట్ రిపోర్ట్ ఎక్కడా వైసీపీకి క్లీన్‌చిట్ ఇవ్వలేదు. రిపోర్ట్‌లో జంతువుల కొవ్వు ఉందని స్పష్టంగా ఉంది. భగవంతుడితో పెట్టుకున్నవారు సర్వనాశనం అయిపోతారు తప్ప బతికున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా చేసిన మహాపాపానికి దేవుడిని క్షమాపణ కోరుకోవాలి. భగవంతుడికి మొకరిల్లే వరకూ విషయాన్ని వదిలిపెట్టం. హిందూ ధర్మాన్ని కాపాడే విషయంలో చాలా స్పష్టంగా ఉన్నాం. కల్తీ లడ్డూ వ్యవహారం ముమ్మాటికీ తెలిసి చేసిన నేరం. 2022లోనే కల్తీ నిర్ధారణ అయినసూ.. అయోధ్యకు అవే కల్తీ లడ్డూలు పంపి మహాపాపానికి ఒడిగట్టారు' అని పవన్ కల్యాణ్ ధ్వజమె త్తారు.భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి.కల్తీ లడ్డూ వ్యవహారంలో కళ్ల ముందు ఎన్నో వాస్తవాలు కనిపిస్తుంటే మాట్లాడకపోవటం సబబు కాదని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 'అన్ని నివేదికలు.. ప్రసాదంలో వాడిన పదార్థాల్లో నెయ్యి లేదని నిర్ధారించాయి. ఎన్డీడీబీ జంతుకొవ్వు అవశేషాలు నిర్ధారిస్తే, తమ వద్ద అలాంటి పరీక్ష చేసే సామర్థ్యం లేదని ఎన్డీఆర్ఐ చెప్పింది. ప్రతీమాట భక్తుల మనోభావాలు, సెంటిమెంటును దృష్టిలో పెట్టుకునే మాట్లాడుతున్నాం. దేవుడి విషయాన్ని రాజకీయం చేయకూడదనే నిష్ఠతో వ్యవహరిస్తూ వస్తున్నాం. ప్రజలకు వాస్తవాలు చెప్పకుంటే అది ఇంకా పెద్ద తప్పు అవుతుందనే వాస్తవాలు బయటపెడుతున్నాం. వైసీపీ హయాంలో పెద్దఎత్తున దేవాలయాలపై దాడులు జరిగితే ఎలాంటి చర్యలు తీసుకోలేదు' అని పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తిరుమల లడ్డూ వ్యవహారంలో ఏక సభ్య కమిషన్ ఏర్పాటు: సీఎం

**అమరావతి, ఫిబ్రవరి 05:** తిరుమల లడ్డూ తయారీలో నకిలీ నెయ్యి వినియోగం వ్యవహారంపై ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ ఏకసభ్య కమిటీ ఎదుట అన్ని నివేదికలు ఉంచుతామని తెలిపారు. గురువారం రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. లడ్డూ వ్యవహారంలో చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సీబీఐ నివేదిక ఇచ్చిందన్నారు. ఈ వ్యవహారంలో తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తి లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తప్పులు చేసి తమపై ఆరోపణలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. దుర్మార్గాలు చేసి తిరిగి తమపై ఎదురుదాడి చేస్తున్నారని వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా ఏపీ సీఎం ఎండగట్టారు.వైసీపీ పాలనలో ఐదేళ్లు తిరుమలకు భక్తులు రావాలంటే అనుమానించే పరిస్థితి ఏర్పడిందన్నారు. తనతోనే కాదు.. దేవుడితో సైతం వైసీపీ వాళ్లు పెట్టుకున్నారని తెలిపారు. వైఎస్ జగన్ అన్యమతస్తుడు కావొచ్చు.. కానీ డిక్లరేషన్ ఇచ్చి ఆయన దర్శనం చేసుకోవాలని అభిప్రాయపడ్డారు. శ్రీవారిపై జగన్‌కు నమ్మకం ఉంటే డిక్లరేషన్ ఎందుకు ఇవ్వలేదంటూ ప్రశ్నించారు. దేవుడి పవిత్రత దెబ్బతీసేందుకే లడ్డూలో రసాయనాలు కలిపారని విమర్శించారు. రసాయనాలు కలిపారని సీబీఐ చార్జ్‌షీట్‌లో ఉందని స్పష్టం చేశారు. ఈ మహాపాపంపై వైసీపీ నేతలు క్షమాపణలు చెప్పారా? అంటూ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. ఈ మహాపాపంపై ప్రతి



ఒక్కరూ చర్చించాలన్నారు.తమపై ఎదురుదాడి చేస్తారా?.. మీకు ఈ ధైర్యం ఎవరిచ్చారు? అంటూ వైసీపీ నేతలను సీఎం చంద్రబాబు సూటిగా ప్రశ్నించారు. పరకామణి కేసును సెటిల్‌మెంట్ చేసి సమర్థిస్తారా? అంటూ వైసీపీ అగ్రనేతల వైఖరిని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తప్పుపట్టారు. అలాగే దొంగతనం చేసిన వారిని సమర్థిస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది వేంకటేశ్వరస్వామిపై దాడేనని ఆయన అభివర్ణించారు. మహా పాపం చేశారు.. క్షమాపణలు చెప్పాలంటూ వైసీపీ నేతలను డిమాండ్ చేశారు.తప్పు చేసినవారికి దేవుడు ఎలాంటి శిక్ష వేస్తాడో మీరే చూస్తారన్నారు. దేవుడి పవిత్రతను దెబ్బతీయాలనుకునే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. దోషులను కచ్చితంగా శిక్షిస్తామన్నారు. దేవుడి పవిత్రతను కాపాడలేనంత అసమర్థులం కాదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కూటమి నేతలు ఎక్కడైనా బూతులు మాట్లాడారా? అంటూ ప్రశ్నించారు. ఇప్పటికీ వైసీపీ నేతలు బూతులు మాట్లాడుతున్నారంటూ సీఎం చంద్రబాబు మండిపడ్డారు.ఇక తిరుమలలో ఇటీవల కొన్ని అపచారాలు జరిగాయన్నారు. లడ్డూ కల్తీ ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశమని పేర్కొన్నారు. 2003లో తనపై హత్యా యత్నం జరిగితే శ్రీవారే కాపాడారని.. అలాగే గతంలో ఏడు కొండలు కాదు.. రెండు కొండలని మాట్లాడారని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. వైసీపీ పాలనలో వారి ప్రవర్తన పరాకాష్టకు చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామతీర్థంలో రాముడి తల తీసేశారని ప్రశ్నిస్తే తనపై కేసు పెట్టారని చెప్పారు. అంతర్వేది, దుర్గగుడిలో దుర్మార్గాలపై చర్యలు తీసుకోలేదని వివరించారు.మరోవైపు 2022లో జఖీ=× రిపోర్ట్‌లో కల్తీ జరుగుతోందంటే.. ఆ నివేదికను కావాలని తొక్కి పెట్టారని చెప్పారు. తాను సీఎం కాగానే తిరుమల తిరుపతి దేవస్థానం ప్రక్షాళన ప్రారంభించానని వివరించారు. నెయ్యిలో పొరపాట్లు జరుగుతున్నాయని శాంపిల్స్ నేషనల్ డైరీ డవలప్‌మెంట్ బోర్డు (చీఈఈదీ)కి పంపామన్నారు. వైసీపీ తప్పుచేసి తిరిగి మమ్మల్ని క్షమాపణ చెప్పమంటున్నారని పేర్కొన్నారు. బూతులు తిడితే నోరుమూసుకుని కూర్చోవాలంటున్నారంటూ వైసీపీ నేతలు వ్యవహరిస్తున్న తీరును సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా వివరించారు.

# టీటీడీ నెయ్యి టెండర్‌లో అక్రమాలు పయ్యావుల షాకింగ్ కామెంట్స్

**అమరావతి, ఫిబ్రవరి5 (ఆంధ్రజ్యోతి):** శ్రీవారి లడ్డూ కల్తీ విషయంలో అనుమానాలపై వాస్తవాలు చెబుతున్నామని ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. వేంకటేశ్వర స్వామి లడ్డూ గట్టిగా ఉందని, సువాసన లేదని భక్తులు గతంలో తమకు ఫిర్యాదు చేశారని తెలిపారు. అప్పటి ఈవో ధర్మారెడ్డికి పోటు కార్మికులు చెపితే.. ఆర్గానిక్ నెయ్యి అలానే ఉంటుందని చెప్పారని ప్రస్తావించారు. ఈవో తన విధి నిర్వహణలో భాగంగా చీఈఈదీకి శాంపిల్స్ పంపారని గుర్తు చేశారు. చీఈఈదీ రిపోర్టుతో అందరు నివ్వెరపోయారన్నారు. వా వ్యాల్యూలో తేడాతో కల్తీ జరిగినట్లుగా నివేదిక వచ్చిందని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన అమరాతి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు.సీఎఫ్టీఆర్ఐ మరో నివేదిక.నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఆ విషయాలను ప్రజల ముందు పెట్టారని, నాటి రిపోర్టును వివరించారని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. 'ఈ కల్తీ వ్యవహారాన్ని తేల్చడానికి సిట్‌ను ఏర్పాటు చేశాం. దీనిలో మరో ఇద్దరు



అధికారులను యాడ్ చేసి సీబీఐ ఆధ్వర్యంలో దర్యాప్తు చేయాలని నిర్ణయించారు. టీటీడీలో ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కటీ తెలిసే జరిగింది. తెలియక కాదు... సీఎఫ్టీఆర్ఐ కూడా మరో నివేదిక ఇచ్చింది. బెటాసిస్టో స్టిరాయ్ దీనిలో ఉన్నట్లు పేర్కొంది. ఇంత తెలిసిన తర్వాత కూడా టీటీడీ మాజీ చైర్మన్ ఈ విషయాన్ని తొక్కిపెట్టారు. 60 లక్షల లీటర్లు కల్తీ నెయ్యి సరఫరా చేశారు, రూ.234 కోట్లు దుర్వినియోగమైంది' అని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు.వారిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు..చిన్న అప్పన్న బోలేబాబా డెయిరీ దగ్గరకు వెళ్లి ఈ టెండర్ ఇవ్వాలని కోరారని.. వారు అంగీకరించలేదని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. 'వారిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు. తర్వాత కూడా వారి సంస్థను తీసుకోవడం కుదరదని.. ఏఆర్ డెయిరీ, వైష్ణవి డెయిరీల ద్వారా సరఫరా చేయించారు. కిలోకు రూ.35లు నష్టానికి వారు సరఫరా చేశారు. ఇది వారికి ఎలా సాధ్యమైందో ఆలోచించాలి. రూ.320లకు నెయ్యి ఎలా ఇచ్చారు... బోలే బాబా అనే సంస్థ నెయ్యి అని పిలువబడే నెయ్యిని తయారు చేశారు. ఫామాయిల్, పామ్ కెర్నల్ ఆయిల్‌ను నెయ్యి వాసన వచ్చేలా, రంగువచ్చేలా తయారు చేశారు. బోలేబాబాలో పదిమంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. వీరిలో స్వీపర్లు, వాచ్‌మెన్‌లు కాకుండా ఆరుగురు ఉన్నారు' అని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

# పంచాయతీరాజ్ ఉద్యోగి ఆస్తులపై ఏసీబీ రైడ్స్ ఇరు తెలుగు రాష్ట్రాల్లో సోదాలు

**విశాఖపట్నం, ఫిబ్రవరి5 :** ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలతో విశాఖలో పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన విశ్రాంత ఉద్యోగి కె.శ్రీనివాసరావు నివాసాల్లో ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) అధికారులు గురువారం విస్తృత సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ సోదాలు విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లా ప్రాంతాలతో పాటూ హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి ప్రాంతంలో ఒకేసారి కొనసాగుతున్నాయి.ఏక కాలంలో సోదాలు.ముందస్తు సమాచారం ఆధారంగా ఏసీబీ అధికారులు ఈరోజు ఉదయం నుంచి ఒకేసారి పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. విశాఖపట్నం, మధురవాడ, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లా సహా హైదరాబాద్ శివారులోని శేరిలింగంపల్లి ప్రాంతాల్లో శ్రీనివాసరావుకు చెందిన ఇళ్లు, బంధువుల నివాసాలు, అనుబంధ ఆస్తులపై సోదాలు కొనసాగుతున్నట్లు సమాచారం.ఆస్తులపై అనుమానాలు.పంచాయతీరాజ్ శాఖలో పనిచేసిన సమయంలో




శ్రీనివాసరావు ఆదాయానికి మించి భారీగా ఆస్తులు కూడబెట్టినట్టు ఏసీబీకి ఫిర్యాదులు అందినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆయనపై కేసు నమోదు చేసి సోదాలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రాథమికంగా స్థిరాస్తులు, బ్యాంక్ డిపాజిట్లు, బంగారం, నగదు, విలువైన పత్రాలు వంటి అంశాలపై అధికా రులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.హైదరాబాద్ శేరిలింగంపల్లిలో సోదాలు.శ్రీనివాసరావుకు హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి ప్రాంతంలోనూ నివాస భవనం ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఈ మేరకు సోదాలు నిర్వహించిన అధికారులు.. బ్యాంక్ లావాదేవీలు, పెట్టుబడుల వివరాలను సేకరిస్తున్నారు. సోదాలు పూర్తైన తర్వాత.. ఆయన ఆస్తి వివరాలపై అధికారిక ప్రకటన విడుదల చేయడం సహా తదుపరి చర్యలు చేపట్టే అవకాశముంది. ఏసీబీ సోదాలతో విశాఖ, మధురవాడ ప్రాంతాల్లో స్థానికంగా ఉత్కంఠ నెలకొంది. పంచాయతీరాజ్ శాఖకు చెందిన విశ్రాంత ఉద్యోగిపై ఇంత పెద్ద స్థాయిలో సోదాలు జరగడంపై చర్చనీయాంశంగా మారింది

# ఏపీ హైకోర్టును ఆశ్రయించిన మాజీ మంత్రి అంబటి రాంబాబు

**అమరావతి:** మాజీ మంత్రి అంబటి రాంబాబు గురువారం ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన క్రిమినల్ కేసును కొట్టివేయాలన కోరుతూ ఆయన లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. అంబటి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం.. ఈ పిటిషన్‌ను విచారించేందుకు అంగీకరించింది.రాజకీయ కక్షసాధింపులో భాగంగా తనపై ఏడేళ్ల లోపు శిక్షపడే సెక్షన్లతో కేసులు నమోదు చేశారని ర్షంబాబు తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసుల్లో ట్రయల్ కోర్టు తనకు రిమాండ్ విధించడాన్ని ఆయన హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తనపై ఉన్న కేసులను కొట్టివేసి, ఊరట కల్పించాలని కోరారు.





TO-DAY TELANGANA Telugu News Paper
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# బీజాపుర్‌లో మరో ఎన్‌కౌంటర్- మావోయిస్టు కీలక నేత ఉదమ్ సింగ్ హతం

**ఛత్తీస్‌గఢ్** :ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపుర్ జిల్లా అటవీప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య కాల్పులు జరిగాయి. ఆ ఘటనలో మావోయిస్టు కీలక నేత ఉదమ్ సింగ్ మృతి చెందాడు. ఘటనాస్థలి నుంచి మృతదేహంతో పాటు ఏకే-47 రైఫిల్‌ను స్వాధీం చేసుకున్నట్లు భద్రతా దళాలు తెలిపాయి. ఆ ప్రాంతంలో ఇంకా మావోయిస్టుల గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నాయి.జిల్లాలోని దక్షిణ అటవీ ప్రాంతంలో సాయుధ మావో యిస్టుల ఉన్నట్లు భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో జిల్లా పోలీసు, డీఆర్‌జీ (డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్), కేంద్ర భద్రతా బలగాల సంయుక్తంగా సెర్చ్ ఆపేరషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో బుదవారం ఉదయం 7:30 గంటల సమయంలో అప్పటికే మాటువేసి ఉన్న మావోయిస్టులు, బలగాలపై కాల్పులు జరిపారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా దళాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఈ ఘటనలో మావోయిస్టు కీలక నేత ఉదమ్ సింగ్ మృతి చెందాడు.ఏకే-47 స్వాధీనం ఘటనాస్థలం నుంచి మావోయిస్టు మృతదేహంతో పాటు, ఒక ఏకే-47 ఆటోమేటిక్ రైఫిల్ స్వాధీనం చేసుకున్నట్లు బీజాపుర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ తెలిపారు. అయితే ఆపరేషన్ ముగిసిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఎస్?పీ తెలిపారు. ఇంకా మరికొంత మంది మావోయిస్టులు సమీపంలోనే దాక్కుని ఉండే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.మొత్తం ప్రాంతాన్ని చుట్టుముట్టి సమగ్ర కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోందని చెప్పారు. అప్పుడప్పుడు ఇరువైపులా కాల్పులు కొనసాగుతున్నాయని అన్నారు. చుట్టుపక్కల గ్రామాల్లో భద్రత పెంచారు. గ్రామస్థులు అటవీ ప్రాంతంలోకి వెళ్లొద్దని హెచ్చరించారు. పుకార్లు నమ్మవద్దని, భద్రతా బలగాలకు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.ఝార్ఖండ్



ఎన్‌కౌంటర్‌లో 15 మంది మృతిఇక గత నెలలో ఝార్ఖండ్‌లో సారండా అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 15 మంది మావోలు మృతి చెందారు. ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు పతిరామ్ మాంఝీ మరణించారు. కాగా, పతిరామ్ మాంఝీపై రూ.5 కోట్లు రివార్డు ఉంది. సారండా అటవీ ప్రాంతంలో సీఆర్‌పీఎఫ్, భద్రతా దళాలు కలిసి మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ చేపట్టాయి. ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు తారసపడ్డారు. ఈ క్రమంలో మావోలు కాల్పులు జరిపారు. వెంటనే ప్రతిస్పందించిన భద్రతా బలగాలు మావోలపై భీకర కాల్పులతో విరుచుకుపడ్డారుఈ ఏడాదిలో 23మంది హతంఛత్తీసగఢ్‌లో ఈ ఏడాదిలో ఇప్పుటివరకు జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో కనీసం 23 మంది మావోయిస్టులు హతమయ్యారు. జనవరి 3న సుక్మా, బీజాపుర్‌లో జరిగిన రెండు ఎన్‌కౌం టర్లలో 14 మంది హతమయ్యారు. బీజాపుర్‌లో జనవరి 17న ఆరుగురు, జనవరి 29న మరో ఇద్దరు మావో యిస్టులు మృతి చెందారుదాదాపు 256 మంది మావోలు మృతి!గతేడాది జనవరి నుంచి డిసెంబర్ మధ్య బస్తర్ డివిజన్‌లోని వివిధ జిల్లాల జరిగిన ఎన్?కౌంటర్లలో దాదాపు 285 మంది మావోలు మృతి చెందినట్లు తెలుస్తోంది. దాదాపు 665 ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో ఏకే 47, ఎల్‌ఎంజీ, ఐఎన్‌ఎస్‌ఏఎస్, ఎస్‌ఎలఆర్ వంటి ఆటోమెటిక్ ఆయుధాలు ఉన్నాయి. వీటితో పాటు అదనంగా 303 భర్మార్లు, బీజీఎల్ లాంచర్లు, సింగిల్ షాట్ రైఫిల్స్, కార్బైన్‌లతో సహా వివిధ రకాల ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. అయితే వీటిలో కొన్నింటిని ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి స్వాధీనం చేసుకోగా, మరికొన్నింటిని అడవి ప్రాంతం నుంచి పునరావాసం పొందిన మావోయిస్టుల నుంచి తీసుకున్నారు.ఇదిలా ఉండగా 2026 మార్చి 31 నాటికి దేశాన్ని మావోయిస్టు రహితంగా మారుస్తా మని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇదివరకే ప్రకటించారు. ఆపరేషన్ కగార్, మావోల ఏరివేతే లక్ష్యంగా ముందుకు వెళుతుందని తెలిపారు. మావోయిస్టులతో ప్రభుత్వం ఇక ఎటువంటి చర్చలు జరపదని, ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామని పేర్కొన్నారు. ఆ విధంగా లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రయోజనాలు తప్పకుండా అందిస్తామని, జనజీవన స్రవంతిలో కలిసిన వారికి పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# ఖర్గే, నడ్డా మధ్య వాగ్వాదం రాజ్యసభలో హోరాహోరీ



ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే, కేంద్ర మంత్రి జేపీ నడ్డా మధ్య పార్లమెంటరీ విధానంపై రాజ్యసభలో తీవ్ర వాగ్వాదం జరిగింది. బుధవారం లోక్‌సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేయాల్సిన ప్రసంగం ఆగిపోయిన సంగతి తెలిసిందే. గురువారం రాజ్యసభలో కూడా అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల యుద్ధం మొదలైంది. పార్లమెంటులో జాతీయ ప్రయోజన అంశాల గురించి మాట్లాడటంపై ఆంక్షలు విధిస్తున్నారని ఖర్గే ఆరోపించడంపై కేంద్ర మంత్రి జేపీ నడ్డా అభ్యంతరం వ్యక్తం చేశారు 'పార్లమెంట్ అంటే లోక్ సభ, రాజ్యసభ రెండూ ఉంటాయి. లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు దేశ ప్రయోజనాల గురించి మాట్లాడాలనుకున్నారు. కానీ అలా చేయడానికి ప్రభుత్వం అనుమతించలేదు. మీరు సభను ఇలా ఎలా నడపగలరు' అని ఖర్గే ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు జేపీ నడ్డా స్పందిస్తూ.. 'లోక్‌సభ కార్యకలాపాలను రాజ్యసభలో చర్చించలేము. నా గౌరవనీయ సహోద్యోగి ఈ విషయాన్ని తెలుసుకోవాలి' అని సమాధానం ఇచ్చారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం దేనిపైనా చర్చ నిర్వహించడానికైనా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని నడ్డా అన్నారు 'లోక్‌సభలో ఏ ప్రశ్నకైనా సమాధానం ఇవ్వడానికి ప్రధాని మోదీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు (. కానీ ప్రతిపక్షం సభా కార్యకలాపాలను ముందుకు సాగనివ్వడం లేదు. ప్రతిపక్షాలు అడిగినట్లుగా కేంద్ర మంత్రి పియూష్ గోయల్ భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందాలపై ఒక ప్రకటన చేశార'ని జేపీ నడ్డా గుర్తు చేశారు. తీవ్ర వాగ్వాదం తర్వాత, ప్రతిపక్ష ఎంపీలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశారు.

# ప్రధాని ప్రసంగం లేకుండానే తీర్మానానికి ఆమోదం - మోదీపై దాడికి ప్లాన్!- స్పీకర్ క్లారిటీ

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల వేళ ఆసక్తికర సంఘటన జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి లోక్‌సభ గురువారం ఆమోదించింది. సాధారంగా ఈ తీర్మానంపై ప్రధాని ముగింపు ఉపన్యాసం ఇస్తారు. కానీ, ఈసారి ప్రధాని ప్రసంగం లేకుండానే ఆ తీర్మానాన్ని ఆమోదించడం గమనార్హం. ప్రధాని ప్రసంగం లేకుండా ఈ తీర్మానం ఆమోదించడం 2004 తర్వాత ఇదే మొదటిసారి.లోక్‌సభలో ప్రధాని మోదీపై దాడి చేయడానికి కాంగ్రెస్ పార్టీ సభ్యులు ప్లాన్ చేసారని లోక్?సభ వర్గాలు తెలిపాయి. ప్రధానిని సభలోనే చుట్టుముట్టేందుకు పథక రచన చేసినట్లు తెలిసినట్లు వెల్లడించాయి. ఈ క్రమంలో భద్రతా కారణాల దృష్ట్యా స్పీకర్ ఓం బిర్లా సభను అర్ధాంతరంగా వాయిదా వేశారు. ఫలితంగా, దశాబ్దాల సంప్రదాయానికి భిన్నంగా, ప్రధాని మోదీ ప్రసంగం లేకుండానే రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది. స్పందించిన స్పీకర్‌ఈ అంశంపై స్పీకర్ ఓం బిర్లా స్పందించారు. "రాజకీయ విభేదాలను స్పీకర్ స్థానం వరకు తీసుకురావడం ఈ



సభ సంప్రదాయం కాదు. నిన్న కొంతమంది ఎంపీలు సభలో ప్రవర్తించిన తీరు హేయమైనది. ప్రధాని ప్రసంగం సమయంలో గొడవ చేయాలని కాంగ్రెస్ ఎంపీలు ప్లాన్ చేశారు. వారు ప్రధాని కుర్చీని చుట్టుముట్టారు. ఆ సమయంలో ప్రధాని సభకు వస్తే పరిస్థితి అదుపుతప్పుతుందని భావించాను. అందుకే ఆయనకు సలహా ఇచ్చి సభకు రావొద్దని చెప్పాను. ఇది పార్లమెంట్ చరిత్రలోనే మాయని మచ్చ" అని స్పీకర్ పేర్కొన్నారు.అసలేం జరిగిందిబుధవారం లోక్‌సభలో సభలో హైడ్రామా నడిచింది. దీనికి మూలం రెండు అంశాలు. ఒకటి అమెరికాతో వాణిజ్య ఒప్పందం, రెండు మాజీ ఆర్మీ చీఫ్ నరవణె పుస్తకంలోని అంశాలు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడారు. ఈ క్రమంలో ఆయన రిటైర్డ్ జనరల్ ఎం.ఎం. నరవణె రాసిన పుస్తకంలోని అంశాలను ప్రస్తావించారు. లద్దాఖ్ సరిహద్దు ఘర్షణల విషయంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు. దీనిపై అధికార పక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగి సభ దద్దరిల్లింది.మహిళా ఎంపీలే అస్త్రంగా?లోక్‌సభ వర్గాలు వెల్లడించిన విషయాలు విస్తుగొలుపుతున్నాయి. "సభలో ప్రధాని మోదీని చుట్టుముట్టి దాడి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ పక్కా ప్లాన్ చేసింది. ఇందుకోసం మహిళా ఎంపీలను ముందుంచినట్లు సమాచారం. వారు మోదీ స్థానం వద్దకు వెళ్లి ఆయన్ను చుట్టుముట్టాలని చూశారు.

# నాలుగు వారాల్లో రెగ్యులర్ డీజీపీ నియామకం పూర్తి చేయాలి సుప్రీంకోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి నియామకాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ యూపీఎస్సీ.. సుప్రీంకోర్టును ఆశ్రయించింది. డీజీపీ నియామకాన్ని సస్పెండ్ చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన



న్యాయస్థానం.. వాదనలు వినిపించి విచారణను ముగించింది.ఇటీవల తెలంగాణ హైకోర్టు డీజీపీ నియామకాన్ని సవాల్ చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ.. పూర్తిస్థాయి డీజీపీ నియామక ప్రక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని యూపీఎస్సీతో పాటు తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది సుప్రీం కోర్టు. ఈ ప్రక్రియను యూపీఎస్సీ, తెలంగాణ ప్రభుత్వం సమన్వయంతో నిర్వహించాలని స్పష్టంగా ఆదేశించింది. ఈ విషయంలో హైకోర్టు తీర్పును సుప్రీం న్యాయస్థానం సవరించింది. గత ఏప్రిల్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోవాలని యూపీఎస్సీ సహా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.తెలంగాణలో పోలీస్ పరిపాలనపై ప్రభావంసుప్రీంకోర్టు తీర్పుతో తెలంగాణలో రెగ్యులర్ డీజీపీ నియామకంపై నెలకొన్న అనిశ్చితి తొలిగే అవకాశం కనిపిస్తోంది. నాలుగు వారాల్లో నియామకం పూర్తి కావాల్సి ఉండటంతో రాష్ట్ర పోలీస్ పరిపాలనలో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశముంది.

# అజిత్‌తో కలిసి విమానంలో నేనూ వెళ్లాల్సింది, కానీ జస్ట్ మిస్

**మహారాష్ట్ర :** ఇటీవల మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దివంగత అజిత్‌పవాంతో పాటు మరో నలుగురు వ్యక్తులు విమాన ప్రమాదంలో మృతిచెందారు. అయితే ఆయన ప్రయాణించే విమానంలో తాను వెళ్లాల్సి ఉండేనని మహారాష్ట్ర మాజీ మంత్రి, రాష్ట్రీయ సమాజ్‌పక్ష (ఆర్‌ఎస్‌పీ) అధినేత మహాదేవ్ జంకర్ తాజాగా వెల్లడించారు. కానీ చివరినిమిషంలో ముంబయి?కి ఆలస్యంగా చేరుకోవడంతో మిస్ అయ్యానని తెలిపారు. ఈ మేరకు మీడియాతో మాట్లాడితూ, పలు వ్యాఖ్యలు చేశారు. విమాన ప్రమాదానికి కొద్ది రోజుల ముందు తాను అజిత్ పవాంతో మాట్లాడానని తెలిపారు. బారామతికి తనతో పాటు ప్రయాణించమని అజిత్ తనను ఆహ్వానించారని చెప్పారు. అయితే, తాను ముంబయికి చేరుకునే సరికి ఆలస్యం అయ్యిందని పేర్కొన్నారు. దీంతో ఆయనతో ప్రయాణించలేకపోయానని తెలిపారు. కానీ కొద్దిసేపటికి అజిత్ పవార్ ప్రయాణించే విమాన ప్రమాదానికి జరిగిందని, ఆ ప్రమాదంలో ఆయన మరణించినట్లు తెలిసిందని మహాదేవ్ జంకర్ చెప్పారు. కాగా, అజిత్ పవార్ మరణంతో తాను ఒక్కసారిగా షాక్‌కుగురయ్యానని ఆయన చెప్పారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని జంకర్? అన్నారు. కాగా, ధంగర్ వర్గానికి చెందిన జంకర్, పశ్చిమ మహారాష్ట్ర, విదర్భ, మరాఠ్వాడా ప్రాంతాల్లోని కొన్ని జిల్లాల్లో ప్రభావం ఉన్న ఆర్‌ఎస్‌పీకి నాయకత్వం వహిస్తున్నారు. ఆయన 2016లో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వంలో పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్యశాఖ మంత్రిగా పనిచేశారు.ఇదిలా ఉండగా, అజిత్ పవార్ చివరి ఫోన్‌కాల్ గురించి నడుస్తోన్న తీవ్ర



చర్చలు ఓ కొలిక్కి వచ్చాయి. ఆ విషయంపై అజిత్ పవార్ బంధువు శ్రీజిత్ పవార్ మీడియాతో మాట్లాడారు. ఆ ఫోన్ కాల్‌లో అజిత్, 'కుల, మత తేడా లేకుండా అందరితోపాటు సమానంగా ముందుకు వెళుతున్నాం. అందరికీ న్యాయం చేయడానికి ప్రయత్నిస్తున్నాం' అని అన్నట్లు ఉందని స్పష్టం చేశారు.సునేత్ర ఇంటికి వెళ్లిన శరద్‌పవార్‌ఎన్‌సీపీ (ఎస్‌పీ) అధినేత శరద్ పవార్‌బుధవారం మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి సునేత్రా పవార్? ఇంటికి వెళ్లారు. అనంతరం మాజీ ఉప ముఖ్యమంత్రి, దివంగత అజిత్ పవార్‌కు నివాళి అర్పించారు. ఆ తర్వాత అజిత్ పవార్ కుమారులైన పార్థ్ పవార్, జయ్ పవార్‌లు శరద్ పవార్‌ను కలిశారు. బారామతిలో పవార్ కుటుంబం స్థాపించిన విద్యాసంస్థ విద్యా ప్రతిష్ఠాన్‌లో ఈ భేటీ జరిగింది. దాదాపు గంటన్నర పాటు వారు పలు విషయాల గురించి మాట్లాడుకున్నారు. అయితే, వారు ఏ విషయంపై మాట్లాడుకున్నారనే విషయం బహిర్గతం కాలేదు.విమాన దుర్ఘటన పూర్తిగా ప్రమాదమే!జనవరి 28న, మహారాష్ట్రలో జరిగిన విమాన ప్రమాదంలో ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ (66) దుర్మరణం చెందారు. పుణె జిల్లాలోని బారామతిలో ఆయన ప్రయాణిస్తున్న విమానం కుప్పకూలడంతో ఆయన మృతి చెందారు. ఈ ప్రమాదంలో ఆయనతో పాటు మరో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారం నిమిత్తం ఆయన ముంబయి నుంచి బారామతి వెళ్తుండగా ఉదయం 8.45 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. అయితే, విమాన ప్రమాదం వెనుక ఏదైనా కుట్రకోణం ఉందన్న ఊహాగానాలు మొదలయ్యాయి. మరోవైపు, ప్రమాదంపై బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సైతం అనుమానం వ్యక్తం చేశారు. ఈ ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఆమె అధికారులను కోరారు.ఈ నేపథ్యంలో ఎన్‌సీపీ (ఎస్‌పీ) అధినేత శరద్ పవార్ స్పందించారు. విమాన దుర్ఘటన పూర్తిగా ప్రమాదమేనని, దీన్ని రాజకీయం చేయొద్దని ఆయన చెప్పారు. అజిత్ పవార్ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని, ఓ సమర్థుడైన నాయకుడిని రాష్ట్రం కోల్పోయిందని ఆయన పేర్కొన్నారు. జరిగిన నష్టాన్ని ఎన్నటికీ పూడ్చలేమని, ప్రతిదీ మన చేతుల్లో లేదన్నారు. రాజకీయం చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దయచేసి ఈ విషాదాన్ని రాజకీయం చేయొద్దని శరద్ పవార్ విజ్ఞప్తి చేశారు.

# బాలికపై సామూహిక అత్యాచారం ఆరుగురు బాలురు అరెస్ట్

**భువనేశ్వర్:** ట్యూషన్ నుంచి ఇంటికి వెళ్తున్న బాలికను ఆరుగురు బాలురు అడ్డుకున్నారు. ఆమెను ఒక చోటకు తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. దీనిని వీడియో రికార్డ్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. బాలిక తండ్రి ఫిర్యాదుతో ఆరుగురు బాలురను పోలీసులు అరెస్ట్ చేశారు. ఒడిశాలోని బోలంగీర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. తురైకేలా పోలీస్ స్టేషన్ పరిధిలోని



ప్రాంతానికి చెందిన 15 ఏళ్ల బాలిక 9వ తరగతి చదువుతున్నది.కాగా, గత ఏడాది డిసెంబర్ 27న ఆ బాలిక ట్యూషన్ నుంచి ఇంటికి తిరిగి వెళ్తున్నది. ఆరుగురు బాలురు ఆమెను అడ్డుకుని ఒకచోటకు తీసుకెళ్లారు. సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. దీనిని వీడియో రికార్డ్ చేశారు. ఈ విషయం ఎవరికీ చెప్పవద్దని ఆ బాలికను బెదిరించారు.మరోవైపు ఆ బాలురు ఇటీవల ఈ వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దీంతో బాలిక తండ్రికి ఈ విషయం తెలిసింది. ఫిబ్రవరి 3న స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.నిందితులైన ఆరుగురు బాలురను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీడియో రికార్డ్ చేసిన మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడైన 17 ఏళ్ల బాలుడ్ని వయోజనుడిగా పరిగణించాలని కోర్టును కోరుతామని పోలీస్ అధికారి వెల్లడించారు.

# భారత్, అమెరికా ట్రేడ్ డీల్‌పై వచ్చేవారం సంతకాలు

భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన సంయుక్త ప్రకటనపై మరో నాలుగైదు రోజుల్లో సంతకాలు జరిగే అవకాశముందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్ వెల్లడించారు. ఆ ప్రకటన ద్వారా ఇరుదేశాల మధ్య వాణిజ్య సహకారానికి స్పష్టమైన దిశా నిర్దేశం కలుగుతుందని తెలిపారు. ఈ మేరకు దిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, పలు వ్యాఖ్యలు చేశారు.సంయుక్త ప్రకటన తర్వాత అమెరికా ప్రభుత్వం భారతదేశానికి అనుకూలంగా టారిఫ్‌లను తగ్గిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేయనున్నట్లు పీయూశ్ గోయల్ చెప్పారు. ప్రస్తుతం భారతీయ వస్తువులపై 25 శాతం పరస్పర సుంకం అమలులో ఉంది. అదనంగా రష్యా క్రూడ్ ఆయిల్ కొనుగోళ్ల కారణంగా మరో 25 శాతం అదనపు సుంకం విధిస్తున్నారు. అయితే ఈ సుంకాలను తగ్గించి 18 శాతానికి తీసుకురావాలని అమెరికా నిర్ణయించే అవకాశం ఉందని తెలిపారు. ఇది అమల్లోకి వస్తే భారత ఎగుమతిదారులకు పెద్ద



ఊరటనిచ్చే అంశంగా మారనుంది. ముఖ్యంగా టెక్స్?టైల్స్, ఫార్మా, ఇంజినీరింగ్ గూడ్స్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాలకు గణనీయమైన లాభం చేకూరే అవకాశముంది.లీగల్ అగ్రిమెంట్? అమల్లోకి వచ్చిన తర్వాతే!జాయింట్ స్టేట్‌మెంట్ తర్వాత పూర్తి స్థాయి లీగల్ అగ్రిమెంట్‌పై సంతకాలు చేయాల్సి ఉంటుందని పీయూశ్ గోయల్ స్పష్టం చేశారు. మార్చి మధ్య నాటికి ఆ ఒప్పందం కుదిరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. లీగల్ అగ్రిమెంట్ అమల్లోకి వచ్చిన తర్వాతే భారత్ తన ఎంఎఫ్ఎన్ టారిఫ్‌లు తగ్గించగలదని వాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ వివరించారు. అమెరికా సుంకాలు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా మారుతాయని, భారత్‌లో మాత్రం చట్టపరమైన ప్రక్రియ తర్వాతే అమలులోకి వస్తాయని తెలిపారు.పూర్తిగా వాణిజ్యానికి సంబంధించిన ఒప్పందమేఈ ఒప్పందంలో పెట్టుబడులకు సంబంధించిన ఎలాంటి కట్టుబాట్లు లేవని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది పూర్తిగా వాణిజ్యానికి సంబంధించిన ఒప్పందమేనని పీయూశ్ గోయల్ పేర్కొన్నారు. అలాగే, కొన్ని అమెరికా ఉత్పత్తులపై భారత్ కూడా సుంకాలు తగ్గించనున్నట్లు తెలిపారు. ఇరుదేశాల ఆర్థిక వ్యవస్థలు పరస్పరపూరకంగా ఉన్నాయని చెప్పారు. ట్రేడ్ డీల్ వల్ల ఇరువైపులా లాభాలే ఉంటాయని అన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కలకలం నర్సుపై కాల్పులు జరిపి హత్య

**భోపాల్:** ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేసే నర్సును ఒక వ్యక్తి హత్య చేశాడు. గన్‌తో ఆమెపై కాల్పులు జరిపి చంపాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు. నర్సు హత్యపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని సాగర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. షాగఢ్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో 25 ఏళ్ల దీప్‌శిఖా చదర్ స్టాఫ్ నర్సుగా



పని చేస్తున్నది. బుధవారం రాత్రి 8 గంటలకు ఆమె ఆసుపత్రికి చేరుకున్నది. నైట్ డ్యూటీ కోసం సిద్ధమవుతున్నది.కాగా, ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద నర్సు దీప్‌శిఖా ఉన్నది. గుర్తు తెలియని వ్యక్తి ఆమెపై దాడి చేశాడు. నర్సును కిందకు తోసి గన్‌తో మూడు రౌండ్లు కాల్పులు జరిపి పారిపోయాడు. రక్తపు మడుగులో కుప్పకూలిన దీప్‌శిఖా అక్కడికక్కడే మరణించింది. ఈ విషయం తెలుసుకుని స్థానికులు భయాందోళన చెందారు.మరోవైపు ఈ సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు ఆ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. ఫోరెన్సిక్ బృందాన్ని రప్పించి ఆధారాలు సేకరించారు. నర్సు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తరలించారు.వెల్లడించారు.

# మంచుకొండల్లోని బృహస్పతి క్షేత్రం- ఈ మొక్కులు తీరిస్తే మీ కోరికలు తీరినట్లే!



దేవతల గురువు బృహస్పతి. అలాగే నవగ్రహాలలో గురు గ్రహానికి అధిపతి కూడా బృహస్పతినే! బుద్ధిబలానికి అధిపతిగా బృహస్పతిని పూజిస్తారు. ఒక్క గురు గ్రహం అనుకూలంగా ఉంటే చాలు మిగిలిన అన్ని గ్రహాల అనుకూలత ఉన్నా లేకపోయినా జీవితంలో విజయ పరంపర కొనసాగుతుంది. సాధారణంగా నవగ్రహాలు అన్ని ఒకే మండపంలో దర్శనమిస్తాయి. గురు గ్రహానికి ప్రత్యేకంగా ఆలయాలు ఉండడం చాలా అరుదు. తమిళనాడులోని ఒక్క కుంభకోణంలో మాత్రమే గురు గ్రహ ఆలయాన్ని చూడవచ్చు. అలాగే దేశంలో మరో చోట కూడా దేవ గురువు బృహస్పతికి ఆలయం ఉంది. ఈ కథనంలో మంచు కొండల్లో వెలసిన బృహస్పతి ఆలయ విశేషాలు తెలుసుకుందాం.

దేవభూమిలో దేవతల గురువుకు ఆలయం

దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్ రాష్ట్రం అనేక అద్భుత ఆలయాలకు నెలవు. ఉత్తరాఖండ్ రాష్ట్రం నైనిటాల్ జిల్లా సమీపంలో దేవతల గురువు అయిన బృహస్పతికి ప్రత్యేకమైన ఆలయం ఉంది. సముద్ర మట్టానికి సుమారు 8000 అడుగుల ఎత్తులో ఉన్న దేవ గురు పర్వతంపై వెలసి ఉన్న బృహస్పతి ఆలయం ప్రకృతి సౌందర్యానికి, ఆధ్యాత్మిక సౌరభానికి కూడా ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయం స్థల పురాణం గురించి తెలుసుకుందాం.

స్థల పురాణంనైనిటాల్ జిల్లాలోని ఓఖల్కండ ప్రాంతంలోని దేవగురు పర్వతంపై బృహస్పతి ఆలయం వెలసి ఉంది. పురాణాల ప్రకారం దేవదానవులు మధ్య భయంకరమైన యుద్ధం జరిగినప్పుడు దేవగురువు అయిన బృహస్పతి ఈ ప్రాంతంలో పరమేశ్వరుని కోసం ఘోర తపస్సు చేసాడు. బృహస్పతి తపస్సుకు మెచ్చిన ఈశ్వరుడు ప్రత్యక్షమై బృహస్పతిని దేవతలకు గురువుగా నియమించాడని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. అలాగే శివుడు బృహస్పతికి నవగ్రహాలలో ఒక గ్రహంగా స్థానం కూడా ఇక్కడే కల్పించినట్లుగా తెలుస్తోంది. తదనంతర కాలంలో ఎందరో మహర్షులు, మునులు ఇక్కడ తపస్సు చేసి ఆత్మజ్ఞానాన్ని పొందినట్లుగా తెలుస్తోంది.

గురు దోష నివారణదేవగురు పర్వతంపై ఉన్న ఈ బృహస్పతి ఆలయాన్ని ఒక్కసారి సందర్శిస్తే గురు గ్రహానికి సంబంధించిన దోషాల నుంచి ఉపశమనం లభిస్తుందని విశ్వాసం. అందుకే ఎంతో మంది భక్తులు తమ జాతకాలలో గురు దోష నివారణ కోసం, జ్ఞానాన్ని పొందడం కోసం ఈ ఆలయాన్ని సందర్శిస్తుంటారు.

జ్ఞానప్రదాతగురువు జ్ఞాన ప్రదాత. అందుకే జ్ఞానం కోరుకునే వారు ముఖ్యంగా విద్యార్థులు ప్రత్యేకంగా ఇక్కడకు వచ్చి తమ మొక్కులు సమర్పిస్తారు. ఈ ఆలయం సందర్శించడం వల్ల తెలివితేటలు, మేధస్సు పెరుగుతాయని భక్తుల నమ్మకం. కాగా, ప్రతి గురువారం ఇక్కడికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తారు.

ఈ మొక్కులు సమర్పిస్తే కోరిక తీరినట్లే!బృహస్పతి ఆలయాన్ని సందర్శించే భక్తులు గురువుకు పసుపు రంగు వస్త్రాలు, పసుపు పూలు, బూందీ లడ్డులు వంటివి సమర్పించడం వలన మొక్కుకున్న మొక్కులు తీరుతాయని అంటారు. శెనగలు, పెసర పప్పు, కంది పప్పు వంటి పప్పుధాన్యాలు ఉప్పు వేసి ఉడికించి బృహస్పతికి నివేదించి ఆలయానికి వచ్చే భక్తులకు ప్రసాదంగా పంచి పెడితే గురుగ్రహ దోషాలు నివారించబడతాయని విశ్వాసంఎలా చేరుకోవాలి?దేవగిరి పర్వతంపై ఉన్న ఈ బృహస్పతి ఆలయానికి చేరుకోవడానికి ముందుగా నైనిటాల్ చేరుకోవాలి. అక్కడ నుంచి భీమ్ తాల్ వరకు ప్రయివేటు వాహనాల ద్వారా చేరుకోవాలి. భీమ్ తాల్ నుంచి ఆలయానికి చేరుకోవడానికి కొన్ని కిలోమీటర్లు ట్రెక్కింగ్ చేయాల్సి ఉంటుంది. మంచుకొండల్లో సుందరమైన ప్రకృతి సౌందర్యాల మధ్య వెలసిన ఈ బృహస్పతి ఆలయాన్ని దర్శించడం ఆధ్యాత్మిక అనుభూతితో పాటు ఒక మరిచిపోని మధురానుభూతిని కూడా కలిగిస్తుంది. మనం కూడా దేవగురువు బృహస్పతి ఆలయాన్ని దర్శిద్దాం. ఆనందానుభూతి సొంతం చేసుకుందాం. ఓం బృహస్పతి దేవాయ నమః

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంత వరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# మొటిమలు, మచ్చలతో విసిగిపోయారా ఈ నీటిని 20 రోజులు తాగితే చాలు.స్కిన్ గ్లో గ్యారెంటీ!




వేప ఆకు నీరు: నేటి బిజీ జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారం,పెరుగుతున్న కాలుష్యం మన చర్మంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతున్నాయి. మొటిమలు,మచ్చలు, జిడ్డుగల చర్మం వంటి సమస్యలు ముఖ్యంగా యువతలో సర్వసాధారణంగా మారుతున్నాయి. ఖరీదైన సౌందర్య ఉత్పత్తులకు కొరత లేనప్పటికీ, వాటి రసాయన సమ్మేళనాలు, దుష్ప్రభావాలు తరచుగా ఆందోళన కలిగిస్తాయి. అందుకే ప్రజలు మరోసారి స్థానిక, సహజ నివారణల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ సాంప్రదాయ నివారణలలో వేప ఆకు నీరు అతి ముఖ్యమైనది. దాని అద్భుతమైన ఔషధ గుణాల కారణంగా విస్తృతంగా వినియోగిస్తున్నారు.

వేప ఆకుల నీటిని తయారు చేయడం చాలా సులభం. ఒక గ్లాసు నీటిలో 8 నుండి 10 తాజా వేప ఆకులను వేసి మరిగించండి. నీరు కొద్దిగా చల్లబడిన తర్వాత, దానిని వడకట్టి ఉదయం ఖాళీ కడుపుతో తాగాలి. చాలా మంది ఇప్పుడు దీనిని తమ డైలీ రోటిన్‌లో భాగంగా చేసుకుంటున్నారు. ఈ సహజ నివారణను క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల కొన్ని రోజుల్లోనే చర్మం మెరుపు, ముఖంలో ప్రకాశవతమైన కాంతి కనిపిస్తుంది.

ఆయుర్వేద నిపుణుల ప్రకారం.. వేప నీరు తాగడం వల్ల శరీరం నుండి విషాన్ని బయటకు పంపి రక్తం శుద్ధి అవుతుంది. రక్తం శుద్ధి అయినప్పుడు, మొటిమలు క్రమంగా సహజంగా మాయమవుతాయి. జిడ్డుగల చర్మం ఉన్నవారికి ఈ నివారణ ఒక వరం. ఇది అదనపు సెబమ్ స్రావాన్ని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. ముఖంపై చికాకు, దురద, ఎరుపు సమస్యల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది.

పాత సిమ్ కార్డులతో కోటీశ్వరులు అయ్యే ఛాన్స్..! అదేలాగో తెలిస్తే

నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఎలాంటి ఇంటి నివారణ అయినా మితంగా తీసుకుంటేనే ప్రయోజనకరంగా ఉంటుంది. వేప నీటిని అధికంగా తీసుకోవడం వల్ల ప్రయోజనం కంటే హానికరం కావచ్చు. ముఖ్యంగా శరీరం చల్లగా ఉన్నవారు, వేప నీటిని పరిమిత పరిమాణంలో, జాగ్రత్తగా తీసుకోవాలి. అంతేకాకుండా, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి. తద

ఆయుర్వేద నిపుణుల ప్రకారం.. వేప నీరు తాగడం వల్ల శరీరం నుండి విషాన్ని బయటకు పంపి రక్తం శుద్ధి అవుతుంది. రక్తం శుద్ధి అయినప్పుడు, మొటిమలు క్రమంగా సహజంగా మాయమవుతాయి. జిడ్డుగల చర్మం ఉన్నవారికి ఈ నివారణ ఒక వరం. ఇది అదనపు సెబమ్ స్రావాన్ని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. ముఖంపై చికాకు, దురద, ఎరుపు సమస్యల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది.

పాత సిమ్ కార్డులతో కోటీశ్వరులు అయ్యే ఛాన్స్..! అదేలాగో తెలిస్తే


నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఎలాంటి ఇంటి నివారణ అయినా మితంగా తీసుకుంటేనే ప్రయోజనకరంగా ఉంటుంది్వారా ఎటువంటి ఆరోగ్య ప్రమాదాలు జరగకుండా ఉంటాయి. అయితే, 20 నుండి 25 రోజులకు మించి వేప ఆకు నీటిని ఎక్కువ రోజుల పాటు తీసుకోకూడదని చెబుతున్నారు.అంతేకాదు..వేప ఆకులను నీటిలో మరిగించి స్నానం చేయడం వల్ల చర్మం పొడిబారడం తగ్గుతుంది. సబ్బు, బాడీ వాష్

ఆయుర్వేద నిపుణుల ప్రకారం.. వేప నీరు తాగడం వల్ల శరీరం నుండి విషాన్ని బయటకు పంపి రక్తం శుద్ధి అవుతుంది. రక్తం శుద్ధి అయినప్పుడు, మొటిమలు క్రమంగా సహజంగా మాయమవుతాయి. జిడ్డుగల చర్మం ఉన్నవారికి ఈ నివారణ ఒక వరం. ఇది అదనపు సెబమ్ స్రావాన్ని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. ముఖంపై చికాకు, దురద, ఎరుపు సమస్యల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది.

పాత సిమ్ కార్డులతో కోటీశ్వరులు అయ్యే ఛాన్స్..! అదేలాగో తెలిస్తే

నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఎలాంటి ఇంటి నివారణ అయినా మితంగా తీసుకుంటేనే ప్రయోజనకరంగా ఉంటుంది. మొటిమల సమస్యను దూరంగా ఉంచుతుంది. తలలో చుండ్రు సమస్య ఉండదు. తామర, ఇతర చర్మ వ్యాధులు రావు. చర్మంలో మెరుపును పెంచుతుంది.(గమనిక: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సలహాలు, సూచనల మేరకు అందిస్తున్నాము. ఏవైనా సందేహాలు లేదా పాటించే ముందు వైద్యులను సంప్రదించండి)

# మేకప్ కిట్ నీట్‌గా ఉండాలా ఈ టిప్స్ సూచిస్తున్న నిపుణులు!



చాలా మంది మేకప్ వేసుకోవడంపై పెట్టిన శ్రద్ధ, మేకప్ కిట్‌ని నీట్‌గా సర్దుకోవడంపై పెట్టరు. ఆఫీసుకు టైం అయ్యిందనో, రోజూ ఏం సర్దుతామన్న బద్ధకంతోనో వాటిని డ్రస్సింగ్ టేబుల్ ర్యాక్‌లో అలాగే పడేస్తుంటారు. దీంతో కిట్ చిందరవందరగా కనిపించడంతోపాటు ఆయా మేకప్ వస్తువులు సమయానికి దొరకవు. పైగా కిట్ శుభ్రంగా లేకపోతే దాని ప్రభావం చర్మ ఆరోగ్యంపైనా పడుతుందంటున్నారు నిపుణులు. ఇలా జరగకూడదంటే, మేకప్ కిట్ లేదా మేకప్ సామగ్రిని భద్రపరచుకునే ర్యాక్‌ను నీట్?గా సర్దుకోవడం మంచిదంటున్నారు. ఇందుకోసం పలు టిప్స్ సూచిస్తున్నారు. మరి, అవేంటో తెలుసుకుందాం!ఎలా పడితే అలా పడేయడం : చాలామంది మేకప్ సామగ్రిని డ్రస్సింగ్ టేబుల్ ర్యాక్‌లో లేదంటే ఓ ప్లాస్టిక్ పౌచ్‌లో అలా పడేస్తుంటారు. ఇలా చేయడం వల్ల ర్యాక్ చిందరవందరగా కనిపిస్తుంది. ఇలా జరగకుండా ఉండాలంటే అదే ర్యాక్‌లో ఓ మేకప్ ఆర్గనైజర్‌ను ఏర్పాటు చేసుకోవాలంటున్నారు నిపుణులు. అందులో లిప్?స్టిక్, ఐబ్రో పెన్సిల్స్, బ్రష్‌లు, పౌడర్లు, క్రీమ్‌లు వంటివి వేటికవే విడివిడిగా అమర్చుకుంటే ర్యాక్ నీట్‌గా కనిపిస్తుందని చెబుతున్నారు.

కొత్తవి కొనగానే : చాలా వరకు మేకప్ వస్తువుల గడువు తేదీ ఏడాది పాటు ఉంటుంది. మరికొన్ని 3-4 నెలల్లో ఎక్స్‌పైరీ అయిపోతాయి. కానీ, కొందరు గడువు తేదీ ముగిసిన వస్తువుల్ని బయట పడేయకుండా, కొత్తగా తెచ్చిన వస్తువుల్నీ ఇదే కిట్‌లో కలిపేస్తుంటారు. దీనివల్ల కిట్‌లో సామగ్రి పెరిగిపోయి చిందరవందరగా కనిపిస్తుందంటున్నారు నిపుణులు. కాబట్టి, కొత్తవి కొనగానే మిగిలిపోయిన మేకప్ వస్తువుల్ని కిట్‌లో నుంచి తొలగించడం మంచిదని సూచిస్తున్నారు.

సోషల్ మీడియాలో చూసి బ్యూటీ ప్రొడక్ట్స్ కొంటున్నారా? – ఈ విషయాలు తప్పక తెలుసుకోవాల్సిందే!

మేకప్ వస్తువుపై మూత : కొందరు హడావిడిలో మేకప్ వస్తువుల్ని వాడుకున్నాక వాటిపై క్యాప్ పెట్టకుండానే ర్యాక్‌లో పడేస్తుంటారు. దీనివల్ల వాటిలోని పదార్థాలు ఇతర సామగ్రికి అంటుకొని ర్యాక్ అంతా చిందరవందరగా కనిపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. పైగా ఆయా వస్తువులు ఇలా బయటికి ఎక్స్‌పోజ్ అవడం వల్ల వాతావరణంలోని తేమ వాటి పైకి చేరి బ్యాక్టీరియా, ఇతర క్రిములూ వృద్ధి చెందే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి ప్రతి మేకప్ వస్తువుపై ఎప్పుడూ మూత పెట్టే ఉంచడం మేలట.బ్రష్ క్లీన్ చేయడం : మేకప్ బ్రష్‌లను ఎప్పటికప్పుడు క్లీన్ చేయకపోవడం వల్ల కూడా కిట్ చిందరవందరగా, అపరిశుభ్రంగా మారిపోతుంది. వాటికి అంటుకున్న అవశేషాలే ఇందుకు ప్రధాన కారణమంటున్నారు నిపుణులు. పైగా దీనివల్ల చర్మ ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని పేర్కొంటున్నారు. కాబట్టి, క్రమం తప్పకుండా ఆయా బ్రష్‌లను క్లీన్ చేసుకోవడం తప్పనిసరంటున్నారు.ఇయర్ బడ్స్ : కంటి మూలలు, ముక్కు దగ్గర ఇలాంటి ప్రదేశాల్లో మేకప్ పరచుకునేలా చేయడానికి ఇయర్ బడ్స్‌ను వాడుతుంటారు. కొందరు ఉపయోగించిన బడ్స్ కూడా మేకప్ కిట్‌లోనే పడేస్తుంటారు. ఇలా ఒకసారి ఉపయోగించింది మళ్లీ వాడకపోవడమే మంచిదంటున్నారు నిపుణులు. తద్వారా కిట్ కూడా చిందరవందరగా మారకుండా ఉంటుందని చెబుతున్నారు.రోజూ ఉపయోగించేవి : అన్ని మేకప్ వస్తువుల్నీ రోజూ ఉపయోగించచ్చు. ఉపయోగించకపోవచ్చు. కానీ, రోజూ మేకప్ వేసుకునే వారు కన్సీలర్, లిప్?స్టిక్, ఐలైనర్, మాయిశ్చరైజర్.. ఇలాంటి ప్రాథమిక వస్తువుల్ని మాత్రం వాడుతుంటారు. కాబట్టి, ఇలాంటి వస్తువుల్ని కిట్‌లో ముందు వరుసలో అమర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. వెనక వైపు ఎక్కువగా హెయిర్ కేర్ వస్తువులు : మేకప్ అంటే స్కిన్ కేర్ మాత్రమే కాదు, హెయిర్ కేర్‌కు సంబంధించిన ఉత్పత్తులు, టూల్స్ కూడా ఉంటాయి. వాటిని చర్మ సంబంధిత ఉత్పత్తులతోపాటుగా కాకుండా విడిగా అమర్చుకోవాలంటున్నారు నిపుణులు. ఒకవేళ ఒకే కిట్‌లో పెట్టుకోవాలనుకుంటే, రెండింటి మధ్య పార్టిషన్ ఉండేలా డ్రాయర్ ఆర్గనైజర్‌ను ఏర్పాటు చేసుకోవాలని చెబుతున్నారు. తద్వారా చూడ్డానికి నీట్‌గా, వాడుకోవడానికి వీలుగానూ ఉంటుందట.

# ఫ్రెండ్స్ మాటే శాసనం – ఈజీగా ఇన్‌ఫ్లుయెన్స్ అవుతున్న "జెన్ జీ"



ప్రతీ మనిషి జీవితంలో ఫ్రెండ్స్? పాత్ర చాలా కీలకం. బాధ, సంతోషంతోపాటు ఇంట్లో వాళ్లకు చెప్పుకోలేని విషయాలన్నీ మిత్రులతోనే షేర్? చేసుకుంటాం. ఏదైనా పని చేయాలంటే వారి సలహా తీసుకుంటాం. అయితే, ఈ విషయంలో పాత తరాలు ఒక పరిధి వరకే ఉండేవి. కానీ, నేటితరం హద్దులు చెరిపేసింది. పూర్తిగా ఫ్రెండ్స్? వల్ల ప్రభావితమైపోతున్నారు. చిన్న చిన్న అంశాలు మొదలు.. జీవితాన్ని నిర్ణయించే విషయాల దాకా అన్నింటా ఫ్రెండ్స్? నిర్ణయాలే అమలవుతున్నాయి! తప్పు, రైటు అనేదాంతో సంబంధం లేకుండా దోస్తుల మాటే శాసనం అన్నట్టుగా ఫాలో అవుతున్నారు. వారు చెప్పిందే చేస్తూ పోతున్నారు. దీన్నే "ఫ్రెండ్?ఫ్లుయెన్సింగ్"? అంటున్నారు. దీని వల్ల మంచితోపాటు, ఇబ్బందులు కూడా ఎదురయ్యే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

జెన్? జీలు తీసుకునే ప్రతి నిర్ణయంలోనూ ఫ్రెండ్స్ ప్రభావం ఎక్కువగా ఉంటోందంటున్నారు నిపుణులు. ఒకరిని ప్రేమించాలంటే ఫ్రెండ్స్? సమ్మతి కూడా ఉండాలని భావించే వారి సంఖ్య పెరుగుతోంది. కెరియర్?ను ఎంచుకునే విషయంలోనూ మిత్రుల మాట జవదాటని వారుంటున్నారు. ఫ్యామిలి మెంబర్స్? ఇచ్చే సలహాలను ఖాతరు చేయడం లేదు. ఫ్రెండ్స్? చెబితే మాత్రం మరో ప్రశ్న వేయకుండా గుడ్డిగా ఫాలో అయిపోతున్నారని చెబుతున్నారు.

భాగస్వామికి ఆ భరోసా – ఇస్తే చాలంటున్న నిపుణులు!

నమ్మేది అందుకే : ఒకరి అభిరుచులు, ఇష్టాయిష్టాలు, మనసులోని బాధలు, తప్పొప్పులు అన్నీ, పేరెంట్స్, బంధువుల కంటే ఫ్రెండ్స్?కే ఎక్కువగా తెలుస్తాయి. ఒకే వయసులో ఉంటారు కాబట్టి.. వారంతా సాధారణంగా ఒకే తరహా ఆలోచనలు, అభిరుచులు, అవసరాలు కలిగి ఉంటారు. అందుకే, వారు చెప్పే మాటలపై నమ్మకం ఉంచుతారని నిపుణులు చెబుతున్నారు. అందుకే, ఫ్రెండ్స్ చెప్పే మాటల్ని జెన్ జీ బలంగా నమ్ముతోందని అంటున్నారు.

సోషల్‌మీడియా తోడై : ఫ్రెండ్స్ నేరుగా చెప్పే మాటలే కాదు, వారు సోషల్ మీడియాలో పెట్టే పోస్టులూ ప్రభావితం చేస్తున్నాయి. ఓ స్నేహితుడు ఒక సందర్శక ప్రాంతానికి వెళ్లి బాగుందంటూ.. సోషల్?మీడియాలో పోస్టు పెడితే చాలు, మిగతా వాళ్లూ అక్కడికి వెళ్లడానికి బయలుదేరుతున్నారు. ఒక వెబ్‌సిరీస్ లేదా సినిమా బాగుందని వాట్సప్ స్టేటస్ పెట్టడం ఆలస్యం.. దాన్నీ చూసేస్తున్నారు. ఏ రెస్టరంట్‌లో తినాలి, ఏ ఫుడ్ బాగుంటుంది ఇలా ప్రతి చిన్న విషయానికీ ఫ్రెండ్స్?పై ఆధారపడుతున్నారు.

ప్రతికూల ప్రభావం లేకపోలేదు : ఫ్రెండ్స్ అభిప్రాయాలను గౌరవించడంలో తప్పు లేదు. అయితే, ఇందులో ప్రతికూల ప్రభావాలు కూడా ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రతిదానికీ మిత్రులపైనే ఆధారపడితే, సొంతంగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం కోల్పోతారని చెబుతున్నారు. కేవలం ఫ్రెండ్స్ చెప్పారని చేసుకుంటూ వెళ్తే, ఒక్కోసారి ఇష్టం లేని పనులు కూడా చేయాల్సి రావొచ్చని అంటున్నారు. వాళ్లకు ఎదురైన అనుభవాలు మీకూ ఎదురవుతాయని భయపడే అవకాశాలు పెరుగుతాయంటున్నారు. అందుకే, పూర్తిగా ఒకరిపై ఆధారపడడం మంచిది కాదని చెబుతున్నారు. ప్రతి విషయానికీ స్నేహితుల అభిప్రాయాలు తీసుకోవడం, వారిపై ఆధారపడటం అలవాటైతే, సొంత ఇష్టాయిష్టాలు, వ్యక్తిత్వం కోల్పోయే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు.ఎంచుకునే విషయంలోనూ మిత్రుల మాట జవదాటని వారుంటున్నారు. ఫ్యామిలి మెంబర్స్? ఇచ్చే సలహాలను ఖాతరు చేయడం లేదు. ఫ్రెండ్స్? చెబితే మాత్రం మరో ప్రశ్న వేయకుండా గుడ్డిగా ఫాలో అయిపోతున్నారని చెబుతున్నారు.

భాగస్వామికి ఆ భరోసా – ఇస్తే చాలంటున్న నిపుణులు!

నమ్మేది అందుకే : ఒకరి అభిరుచులు, ఇష్టాయిష్టాలు, మనసులోని బాధలు, తప్పొప్పులు అన్నీ, పేరెంట్స్, బంధువుల కంటే ఫ్రెండ్స్?కే ఎక్కువగా తెలుస్తాయి. ఒకే వయసులో ఉంటారు కాబట్టి.. వారంతా సాధారణంగా ఒకే తరహా ఆలోచనలు, అభిరుచులు, అవసరాలు కలిగి ఉంటారు. అందుకే, వారు చెప్పే మాటలపై నమ్మకం ఉంచుతారని నిపుణులు చెబుతున్నారు. అందుకే, ఫ్రెండ్స్ చెప్పే మాటల్ని జెన్ జీ బలంగా నమ్ముతోందని అంటున్నారు.

సోషల్‌మీడియా తోడై : ఫ్రెండ్స్ నేరుగా చెప్పే మాటలే కాదు, వారు సోషల్ మీడియాలో పెట్టే పోస్టులూ ప్రభావితం చేస్తున్నాయి. ఓ స్నేహితుడు ఒక సందర్శక ప్రాంతానికి వెళ్లి బాగుందంటూ.. సోషల్?మీడియాలో పోస్టు పెడితే చాలు, మిగతా వాళ్లూ అక్కడికి ఫ్రెండ్స్ సలహాలు, సూచనలు, మద్దతు ప్రతి ఒక్కరికీ అవసరమే. అయితే, గుడ్డిగా ఫాలో కావొద్దని చెబుతున్నారు. ఫ్రెండ్స్?తోపాటు ఫ్యామిలీ మెంబర్స్? సలహాలు, సూచనలు కూడా విని, ఫైనల్?గా డెసిషన్? మాత్రం మీరే తీసుకోవాలని సూచిస్తున్నారు. ఫ్రెండ్స్ చెప్పే విషయాల్లో ఎంత వరకు నిజముంది? మనం పాటిస్తే మంచిదేనా? నష్టపోయే అవకాశం ఎంత? లాభం ఎంత? అంటూ తర్కబద్ధంగా ఆలోచించి సొంత నిర్ణయాలు తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. లేకపోతే భవిష్యత్తులో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం



# రెండోసారి టైటిల్‌పై ఆర్సీబీ గురి

## - మహిళల ప్రీమియర్ లీగ్ 2026 ఎడిషన్ ఆఖరి ఘట్టానికి చేరుకుంది.

మహిళల ప్రీమియర్ లీగ్ 2026 ఎడిషన్ ఆఖరి ఘట్టానికి చేరుకుంది. గురువారం వడోదర వేదికగా జరగనున్న ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు- దిల్లీ క్యాపిటల్స్ అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఈ లీగ్‌లో ఆర్సీబీ తొలి నుంచీ అద్భుతమైన ప్రదర్శనతో ఫైనల్‌కు చేరుకోగా, దిల్లీ పేలవంగా ప్రారంభించినా తర్వాత పుంజుకొని మరోసారి ఫైనల్‌కు చేరింది. ఈ క్రమంలో ఇరుజట్లు ఛాంపియన్‌గా నిలవాలని ఉవ్విళ్లూరుతున్నాయి.డబ్ల్యూపీఎల్ హిస్టరీలో దిల్లీ క్యాపిటల్స్ వరుసగా నాలుగోసారి ఫైనల్ చేరడం విశేషం. దిల్లీ తొలి ఎడిషన్ నుంచి (2023, 2024, 2025, 2026) వరుసగా నాలుగుసార్లు టైటిల్ పోరుకు అర్హత సాధించింది. ఏ జట్టు కూడా ఇన్నిసార్లు ఫైనల్‌కు చేరలేదు. అయితే దురదృష్టవశాత్తు గతంలో ఫైనల్ చేరిన మూడుసార్లూ తుది మెట్టుపై బోల్తా కొట్టి రన్నరప్‌తోనే సరిపెట్టుకుంది. దీంతో ఎలాగైనా ఈసారి డబ్ల్యూపీఎల్ ఛాంపియన్‌గా నిలవాలని దిల్లీ తహతలాడుతోంది. గతంలో చేసిన తప్పిదాలను రిపీట్ చేయకుండా ఆర్సీబీని మట్టికరిపించి టైటిల్ ముద్దాడాలని దిల్లీ ఆశిస్తుంది. కొత్త కెప్టెన్ జెమిమా రోడ్రిగ్స్ నాయకత్వంలో దిల్లీ బలంగానే కనిపిస్తుంది. బ్యాటింగ్‌లో లీసెల్ లీ, షఫాలీ వర్మ లారా వోల్వార్డ్ కీలకం కానున్నారు. బౌలింగ్‌లో చినాల్ హెన్రీ, నందిని శర్మ ప్రత్యర్థులను బెంబేలెత్తిస్తున్నారు. మరి ఈసారైనా అందని ద్రాక్షలా ఉన్న డబ్ల్యూపీఎల్ కప్పు దిల్లీ వశం అవుతుందా లేదా చూడాలి! మరోవైపు ఉన్న ఆర్సీబీ అత్యంత పటిష్ఠమైన జట్టు. ఈ సీజన్‌లో వరుసగా ఐదు విజయాలతో అందరికంటే ముందే ప్లేఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకుంది. అదే జోరుతో ఆడిన ఆర్సీబీ టేబుల్‌లో టాపర్‌గా నిలిచి ఫైనల్‌కు చేరుకుంది. ఈ ఫైనల్‌లోనూ దిల్లీపై నెగ్గి అరుదైన ఘనత సొంతం చేసుకోవాలని ఆర్సీబీ భావిస్తుంది. ఇప్పటిదాకా డబ్ల్యూపీఎల్ మూడు సీజన్లు జరగ్గా అందులో రెండు ముంబయి (2023, 2025), ఒకసారి ఆర్సీబీ (2024) ఛాంపియన్లుగా నిలిచాయి. ఇప్పుడు మరోసారి విజేతగా నెగ్గి అత్యధికసార్లు టైటిల్ నెగ్గిన జట్టుగా ముంబయి సరసన నిలిచేందుకు ఆర్సీబీ ప్రయత్నిస్తుంది. స్మృతి మంధాన కెప్టెన్సీలో ఆర్సీబీ బలంగా ఉంది. మంధానతోపాటు రిచా ఘోష్, జార్జియా వోల్, హారిస్ వంటి బ్యాటర్లు, నదైన్ డి క్లార్క్, సాయిలి సత్ఘారే బౌలింగ్‌లో సత్తా చాటుతున్నారు. ఇప్పటిదాకా ఆర్సీబీ- దిల్లీ జట్ల మధ్య మొత్తం తొమ్మిది మ్యాచ్‌లు జరిగాయి. ఈ హెడ్ టు హెడ్ ఫైట్‌లో ఆర్సీబీపై దిల్లీదే పైచేయిగా ఉంది. దిల్లీ ఆరు మ్యాచ్‌లలో గెలిచింది. బెంగళూరు మూడు మ్యాచ్‌లు నెగ్గింది. ఈ సీజన్‌లో లీగ్ దశలో రెండుసార్లు తలపడగా, ఇరుజట్లు ఒక్కోమ్యాచ్ నెగ్గాయి. వడోదరలోని కోటంబి స్టేడియంలోని పిచ్ ఈ సీజన్ ప్రారంభంలో నెమ్మదిగా ఉంది. దీంతో పరుగులు సాధించడం కష్టమైంది. అయితే గత కొన్ని మ్యాచ్‌లలో పిచ్ మారింగి.


# పాక్‌తో ఆడటానికి నో చెప్పలేదు, వారే నో చెప్పారు

## - టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్

మరో రెండు రోజుల్లో టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభం కానుంది. అయితే.. ఈ మెగా టోర్నీలో భారత్‌తో మ్యాచ్‌ను ఆడబోమని పాక్ ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా భారత్, పాక్ జట్ల మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. పాక్ ప్రభుత్వ నిర్ణయం కారణంగా భారత్, పాక్ మ్యాచ్ పై అనిశ్చితి ఏర్పడింది. తాజాగా భారత్‌తో మ్యాచ్ ఆడమని పాక్ ప్రభుత్వ ప్రకటనపై టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తొలిసారి స్పందించాడు. పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడమని తాము ఎన్నడూ చెప్పలేదన్నాడు. ఆ జట్టుతో మ్యాచ్ ఆడేందుకు తాము కొలంబో వెళతామన్నాడు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఫ్లైయిన్ టికెట్స్ కూడా బుక్ అయ్యాయని తెలిపాడు. సూర్యకుమార్ ఏం మాట్లాడంటే.. మా వైఖరి చాలా స్పష్టంగా ఉంది. మేము వారితో (పాక్) ఆడటానికి నో చెప్పలేదు, వారే నో చెప్పారు. మా విమానాలు బుక్ అయ్యాయి. మేము కొలంబోకు వెళ్తున్నాము. మేం మొదట యూఎస్‌తో ఆ తరువాత నమీబియాతో ఆడతాం. ఆ తరువాత కొలంబో వెళతామని సూర్యకుమార్ యాదవ్ విలేకరుల సమావేశంలో తెలిపాడు. ఐసీసీ టీ20 ప్రపంచ కప్ గ్రూప్ స్టేజ్ లో భారత్‌తో మ్యాచ్‌ను ఆడమని మరోసారి పాకిస్తాన్ ప్రభుత్వం స్పష్టం చేసింది.




# భారత్‌తో మ్యాచ్ ఆడేది లేదు:భారత్‌తో మ్యాచ్ బహిష్కరణపై పాక్ ప్రధాని



టీ20 ప్రపంచకప్‌లో భాగంగా భారత్‌తో ఫిబ్రవరి 15న జరగబోయే మ్యాచ్‌లో ఆడబోమని పాక్ ఇప్పటికే స్పష్టం చేసింది. టోర్నీలోని మిగతా మ్యాచ్‌లు ఆడతామని, ఇండియాతో మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నట్లు దాయాది దేశం ప్రకటించింది. అయితే తాజాగా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా భారత్‌తో తాము మ్యాచ్ ఆడబోమని తేల్చి చెప్పారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఫెడరల్ క్యాబినెట్ సమావేశంలో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'టీ20 వరల్డ్‌కప్ విషయంలో మేం స్పష్టమైన వైఖరి తీసుకున్నాం. భారత్‌తో మ్యాచ్ ఆడకూడదని జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయించాం. క్రీడల్లో రాజకీయాలు ఉండకూడదు. అయినా ఇది సరైన నిర్ణయమే' అని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తెలిపారు. అంతకుముందు పాకిస్థాన్ ప్రభుత్వం కూడా ఎలాంటి కారణం చెప్పకుండా భారత్‌తో జరిగే మ్యాచ్‌లో తమ జట్టు మైదానంలోకి దిగదు అని పేర్కొంది. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా ప్రకటించింది. టీ20 ప్రపంచ కప్‌లో భారత్‌తో జరిగే గ్రూప్-దశ మ్యాచ్‌ను బహిష్కరించాలని పాకిస్థాన్ నిర్ణయించిందని తెలిపింది. ఈ ప్రకటనపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'ఎంపికచేసుకుని మ్యాచ్‌లు ఆడటం గ్లోబల్ టోర్నమెంట్ స్ఫూర్తికి విరుద్ధం. అన్ని అర్హత పొందిన జట్లు షెడ్యూల్ ప్రకారం ఆడాల్సిందే. ఇది క్రికెట్ సమగ్రత, న్యాయం, పోటీ తత్వాన్ని దెబ్బతీస్తుంది. జాతీయ విధాన విషయాలలో ప్రభుత్వాల పాత్రలను ఐసిసి గౌరవిస్తుంది. అయినప్పటికీ ఈ నిర్ణయం ప్రపంచ క్రీడకు లేదా పాకిస్థాన్‌లోని లక్షలాది మంది అభిమానుల సంక్షేమానికి అనుకూలంగా లేదు. పాక్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తన సొంత దేశంలో క్రికెట్‌కు ఉన్న ముఖ్యమైన, దీర్ఘకాలిక ప్రభావాలను పరిగణనలోకి తీసుకుంటుందని ఐసిసి ఆశిస్తోంది. ఎందుకంటే ఇది ప్రపంచ క్రికెట్ పర్యావరణ వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశం ఉంది. పీసీబీ అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనాలని ఆశిస్తున్నాం' అని ఐసీసీ పేర్కొంది.

# వరల్డ్‌కప్ ఆడడం నా కల

## టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ

టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ రీ ఎంట్రీలో దుమ్ము దులిపేశాడు. గతేడాది డిసెంబర్‌లో గాయపడ్డ తిలక్, ఇటీవలే కోలుకొని టీమ్‌ఇండియా వరల్డ్‌కప్ జట్టుతో చేరాడు. వచ్చీ రాగానే బుధవారం సౌతాఫ్రికాతో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో మెరుపులు మెరిపించాడు. 19 బంతుల్లోనే 45 పరుగులు బాదాడు. ఈ క్రమంలో మ్యాచ్ అనంతరం తన రికవరీ గురించి మాట్లాడాడు. తాను ఇంత త్వరగా మైదానంలోకి తిరిగి వస్తానని ఊహించలేదని అన్నాడు. దీనికి ఎంతగానో తోడ్పడిన బీసీసీఐ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు తిలక్ థాంక్స్ చెప్పాడు. ఈ మేరకు బీసీసీఐ అతడు మాట్లాడిన వీడియోను షేర్ చేసింది. 'నిజాయితీగా చెప్పాలంటే, నేను ఇంత త్వరగా మైదానంలోకి తిరిగి వస్తానని ఊహించలేదు. ఇందుకు బీసీసీఐ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు ధన్యవాదాలు. ప్రపంచ కప్‌లో ఆడటం నా డ్రీమ్ అని ఎప్పుడూ చెబుతుంటాను. నేను మైదానంలోకి రాగేనే అందరూ 'తిలక్ తిలక్' అని అరుస్తున్నారు. అది నేను అస్సలు ఊహించలేదు. ఆ మూమెంట్‌ను నేను నిజంగా ఆస్వాదించా. నేను నడుస్తున్నప్పుడు అది నాకు ఉత్సాహాన్నిచ్చింది. ఇషాన్, అభిషేక్‌తోపాటు మిగిలిన వాళ్లు బ్యాటింగ్ చేస్తున్న విధానాన్ని పరిశీలించాను. అందుకే నేనూ భారీ షాట్లు కొట్టగలనని అనిపించింది' అని తిలక్ వర్మ అన్నాడు. 'వార్మప్ మ్యాచ్‌కు ఇంత భారీ సంఖ్యలో ప్రేక్షకులు వస్తారని నేను ఊహించలేదు. స్టేడియం పూర్తిగా నిండిపోయింది. ఇది కేవలం వార్మప్ గేమ్. అయినప్పటికీ అద్భుతంగా అనిపించింది. అందరికీ ధన్యవాదాలు. వాతావరణం నిజంగా అద్భుతంగా ఉంది' అని తిలక్ పేర్కొన్నాడు. వార్మప్ మ్యాచ్‌లో భారత్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో టీమ్‌ఇండియా 5 వికెట్ల నష్టానికి 240 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్ - అభిషేక్ శర్మ జట్టుకు మంచి పునాది వేశారు. వీళ్ల విధ్వంసానికి టీమ్‌ఇండియా తొలి ఆరు ఓవర్లలో 80/1కి స్కోర్‌తో పటిష్ఠ స్థితికి చేరుకుంది. ఇషాన్ కేవలం 20 బంతుల్లో 53 పరుగులు చేశాడు. అన్రీచ్ నోకియా వేసిన ఓ ఓవర్లో ఇషాన్ వరుసగా 6, 6, 4, 6 బాదాడు. ఇక తిలక్ వర్మ (45 పరుగులు: 19 బంతుల్లో; 3x4, 3x6), అక్షర్ పటేల్ (35 పరుగులు నాటౌట్; 23 బంతుల్లో 2x4, 2x6), సూర్యకుమార్ (30 పరుగులు; 16 బంతుల్లో 2x4, 2x6), హార్దిక్ పాండ్య (30 పరుగులు; 10 బంతుల్లో 2x4, 3x6), అభిషేక్ (24 పరుగులు; 18 బంతుల్లో 3x4, 1x6) ఆకట్టుకున్నారు. అనంతరం ఛేదనలో సౌతాఫ్రికా 7 వికెట్లకు 210 పరుగులే చేయగలిగింది.



# తీవ్రంగా గాయపడ్డ బెన్ స్టోక్స్

ఇంగ్లండ్ టెస్ట్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రాక్టీస్‌లో బాల్ తగలడంతో తన ముఖానికి గాయమైందని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఫొటోను షేర్ చేశాడు. అందులో బెన్ స్టోక్స్ కన్ను బాగా వాచిపోవడంతో పాటు పెదవి, ముక్కుకు గాయమైనట్లు కనిపిస్తోంది. ఈ ఫొటోకు స్టోక్స్ 'బంతి పరిస్థితి ఎలా ఉందో మీరు చూడాలి'అని నవ్వుతూ ఉన్న ఎమోజీతో క్యాప్షన్‌గా పేర్కొన్నాడు.ఇంగ్లండ్ మీడియా కథనాల ప్రకారం.. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు స్టోక్స్‌కు ఈ గాయం కాలేదని తెలుస్తోంది. తన సహచర ఆటగాళ్లతో పక్కన నిలబడి ఉన్న సమయంలో ఆకస్మాత్తు వచ్చిన బంతిని స్టోక్స్ గమనించలేదని, అది నేరుగా అతని ముఖం కుడి వైపున బలంగా తాకినట్లు సమాచారం. స్టోక్స్ ఇప్పటికే యాషెస్ సిరీస్‌లో అయిన గాయంతో ఇబ్బంది పడుతున్నాడు.పరిమిత ఓవర్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికిన స్టోక్స్..



# చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ



ఐసీసీ అండర్-19 ప్రపంచ కప్‌లో వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. భారతదేశం తరపున అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాట్స్‌మన్‌గా అతను నిలిచాడు. బీహార్‌లోని సమస్తిపూర్‌కు చెందిన ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్, హరారేలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన ఐసీసీ పురుషుల అండర్-19 ప్రపంచ కప్ 2026 సెమీఫైనల్‌లో భారతదేశం తరపున ఇన్నింగ్స్‌ను ప్రారంభించాడు. 33 బంతుల్లో 68 పరుగుల ఇన్నింగ్స్‌లో అతను నాలుగు సిక్సర్లు బాదాడు. సూర్యవంశీ నాలుగు సిక్సర్లతో అండర్-19 ప్రపంచ కప్‌లో అతని మొత్తం 15 సిక్సర్లు బాదారు, సంజు సామ్‌సన్ 13 గౌరవ్ ధీమాన్ 12 సిక్సర్ల రికార్డు కంటే మూడు ఎక్కువ. భారతదేశం సెమీఫైనల్‌లో ఆఫ్ఘనిస్తాన్‌ను ఏడు వికెట్ల తేడాతో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. 014 టీ20 ప్రపంచ కప్‌లో సంజు సామ్‌సన్ భారతదేశం తరపున ఆరు మ్యాచ్‌లు ఆడి 12 సిక్సర్లు కొట్టగా, ధీమాన్ రెండు ఎడిషన్‌లలో (2004, 2006) 13 మ్యాచ్‌లు ఆడి 12 సిక్సర్లు కొట్టాడు. వైభవ్ సూర్యవంశీ, అండర్-19 ప్రపంచ కప్‌లో భారతదేశం తరపున అత్యధిక సిక్సర్లు బాదిన సామ్ సన్ రికార్డును బద్దలు కొట్టడంతో పాటు, అండర్-19 ప్రపంచ కప్‌లో ఒకే ఎడిషన్‌లో భారత జట్టు తరపున అత్యధిక సిక్సర్లు బాదిన మాజీ రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రికార్డును కూడా బద్దలు కొట్టాడు. అండర్-19 ప్రపంచ కప్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు బాదిన రికార్డు న్యూజిలాండ్‌కు చెందిన ఫిన్ అలెన్, దక్షిణాఫ్రికాకు చెందిన డెవాల్డ్ బ్రూయిన్ పేరిట ఉంది.

TO-DAY TELANGANA
Telugu News Paper
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# అట్లీ, అల్లు అర్జున్ మూవీ
## రష్మిక హీరోయిన్ అంటూ ప్రచారం




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ వరల్డ్ చిత్రం ఎఎ22 ఇప్పటికే సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. సైన్స్ ఫిక్షన్ అడ్వెంచర్ జానర్‌లో రూపొందుతున్న ఈ మూవీ షూటింగ్ శరవేగంగా కొనసాగుతుండగా, దీనిపై అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్నంటు తున్నాయి. సినిమా గురించి చిన్న అప్‌డేట్ బయటకు వచ్చినా క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా ఈ చిత్రంలో నటించే హీరోయిన్‌ల గురించి మరో క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇప్పటికే బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొనే ఈ సినిమాలో మెయిన్ హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఆమెతో పాటు మరో ముగ్గురు కథానాయికలు కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, రష్మిక మందన పేర్లు ప్రముఖంగా వినిపించగా, ఇప్పుడు రష్మిక మందన నిజంగానే షూటింగ్‌లో జాయిన్ అయిందన్న వార్త మరింత హైప్ క్రియేట్ చేస్తోంది. ముంబైలో జరుగుతున్న షెడ్యూల్‌లో రష్మిక పాల్గొంటోందని, అల్లు అర్జున్, జాన్వీ కపూర్, 'కుబేర' ఫేమ్ జిమ్ సర్భలతో కలిసి కీలక సన్నివేశాల్లో నటిస్తోందని ఓ ఆంగ్ల మీడియా ఛానల్ వెల్లడించింది. దాదాపు నెల రోజుల పాటు కొనసాగే ఈ షెడ్యూల్‌లో యాక్షన్ ఎపిసోడ్స్‌తో పాటు ఎమోషనల్ సీన్స్ చిత్రీకరించనున్నట్లు సమాచారం. రమ్యకృష్ణ, యోగిబాబు వంటి ప్రముఖ నటీనటులు కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగమవుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇదే సమయంలో విజయ్ దేవరకొండ,రష్మిక మందన పెళ్లి వార్తలు కూడా సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుండటంతో ఈ మూవీపై మరింత ఆసక్తి పెరిగింది. 'పుష్ప' సిరీస్‌లో అల్లు అర్జున్ , రష్మిక జంట బ్లాక్‌బస్టర్ హిట్ ఇవ్వడంతో ఈ కాంబో మళ్లీ రిపీట్ అవుతుందా అనే ఉత్కంఠ నెలకొంది. మరోవైపు ఈ చిత్రంలో రష్మిక నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతుందన్న రూమర్స్ కూడా వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు ఆమె కెరీర్‌లో చేయని సరికొత్త పాత్రలో, ఛాలెంజింగ్ రోల్‌లో కనిపించనుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. యూనివర్స్ కాన్సెప్ట్‌తో విజువల్ వండర్‌గా తెరకెక్కుతుండగా, అల్లు అర్జున్ మల్టిపుల్ క్యారెక్టర్స్‌లో కనిపించనున్నట్లు సమాచారం.



# 'యానిమల్' సీక్వెల్‌పై అప్‌డేట్ ఇచ్చిన సందీప్ వంగా

రణ్‌బీర్ కపూర్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో వచ్చిన 'యానిమల్' సినిమా సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు. ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'యానిమల్ పార్క్' ఉంటుందని గతంలోనే ప్రకటించిన మేకర్స్, తాజాగా దానిపై ఓ కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఈ సీక్వెల్ షూటింగ్ 2027లో మొదలుపెట్టి, 2028లో సినిమాను విడుదల చేస్తామని దర్శకుడు సందీప్ రెడ్డి వంగా స్పష్టం చేశారు.ప్రస్తుతం 'యానిమల్' చిత్రాన్ని జపాన్‌లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఫిబ్రవరి 13న ఈ సినిమా అక్కడ రిలీజ్ కానున్న నేపథ్యంలో హీరో రణ్‌బీర్ కపూర్, దర్శకుడు సందీప్ రెడ్డి ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జపాన్‌లోని అభిమానులతో ముచ్చటించిన సందీప్ రెడ్డి, 'యానిమల్' సీక్వెల్‌పై వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. 'యానిమల్ పార్క్' కచ్చితంగా ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు. సినిమా షూటింగ్‌కు, విడుదలకు సంబంధించిన స్పష్టమైన ప్రణాళికను వెల్లడించడంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. 'యానిమల్' సాధించిన భారీ విజయంతో సీక్వెల్‌పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఇప్పుడు దర్శకుడే నేరుగా టైమ్‌లైన్ ప్రకటించడంతో ఈ ప్రాజెక్ట్‌పై మరింత స్పష్టత వచ్చింది.

# 16 ఏళ్ల లోపు వారిని సోషల్ మీడియాకు దూరం చేయాలి
### అక్కాచెల్లెళ్ల మృతి ఘటనపై సోనూసూద్ ఆందోళన



సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం యువతను, చిన్నారులను పెను ప్రమాదంలోకి నెడుతున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఆన్‌లైన్ గేమింగ్ కారణంగా ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఆత్మహత్య చేసుకోవడం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ విషాద ఘటనపై ప్రముఖ బాలీవుడ్ నటుడు, రియల్ హీరో సోనూ సూద్ తీవ్రంగా స్పందించారు. 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధించాలని గతంలోనే కోరిన ఆయన.. ఈ తాజా ఘటన నేపథ్యంలో మరోసారి కేంద్ర ప్రభుత్వానికి తన విజ్ఞప్తిని బలంగా వినిపించారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు.'ఘజియాబాద్‌లో ముగ్గురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. వారు హింసకో, పేదరికానికో బలవ్వలేదు.. ఆన్‌లైన్ గేమింగ్, డిజిటల్ వ్యసనం సృష్టించిన కనిపించని ఒత్తిడికి బలైపోయారు. నేను మళ్ళీ చెబుతున్నాను.. చదువు కోసం తప్ప, మిగతా అన్ని విషయాల్లో 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమింగ్‌లను నిషేధించాలి. బాల్యానికి కావాల్సింది సరైన మార్గదర్శకత్వం, ప్రేమ.. అంతే కానీ అల్గారిథమ్స్, స్క్రీన్లు కాదు. ఇది ఎవరినో నిందించడం కోసం కాదు, మన పిల్లలను కాపాడుకోవడం కోసం చేస్తున్న విజ్ఞప్తి. ఈ ఘటనను మరో వార్తగా చూసి మర్చిపోవద్దు.. ఇప్పుడైనా స్పందించాల్సిన సమయం ఆసన్నమైంది'. అంటూ సోనుసూద్

# 20 ఏళ్ల కల..
## వారణాసి లో క్యారెక్టర్ పై అక్కినేని హీరో క్లారిటీ!



అక్కినేని వారసుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి, తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న నటుడు సుమంత్. విలక్షణమైన కథలను ఎంచుకుంటూ ప్రయాణిస్తున్న ఆయన, తాజాగా తన మనసులోని మాటను ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టారు. ముఖ్యంగా గ్లోబల్ డైరెక్టర్ రాజమౌళి, తన ప్రాణమిత్రుడు మహేష్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న భారీ చిత్రం 'వారణాసి' గురించి సుమంత్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారాయి. ఈ ప్రాజెక్ట్‌లో సుమంత్ పాత్ర ఉండబోతుందా? వివరాలు ఇలా వున్నాయి..సుమంత్ కెరీర్ ప్రారంభం నుండి వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్నారు. అయితే, ఆయనకు ఒక తీరని కోరిక ఉందట. అదే దిగ్గజ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో నటించడం. సుమారు 20 ఏళ్ల క్రితమే, రాజమౌళిని కలిసి, ఆయన సినిమాల్లో చిన్న పాత్ర ఉన్నా చేయడానికి సిద్ధమని తన ఆసక్తిని వ్యక్తం చేశారట. అంతేకాక ఎవరైనా డైరెక్టర్ తనకు నచ్చితే వాళ్ళ దగ్గరకు వెళ్లి మీ సినిమాలో ఏదైనా ఛాన్స్ ఉంటే ఇవ్వండి అని తానే స్వయంగా వెళ్లి అడుగుతాను అని ఆయన తెలిపారు. ఇక రాజమౌళి సృష్టించే విజువల్ వండర్స్ అంటే తనకు ఎంతో గౌరవమని, ఆయన పనితీరును తాను ఎప్పుడూ ఆరాధిస్తూనే ఉంటానని సుమంత్ ఈ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు.మహేష్ బాబు, సుమంత్ మధ్య ఉన్న స్నేహం గురించి టాలీవుడ్‌లో అందరికీ తెలిసిందే. మహేష్ బాబు తనకు కేవలం మిత్రుడు మాత్రమే కాదని, తెలుగు చిత్ర పరిశ్రమలో తనకు అత్యంత ఇష్టమైన నటుడు అని సుమంత్ తెలిపారు. ఇప్పుడు రాజమౌళి-మహేష్ బాబు కాంబోలో రాబోతున్న 'వారణాసి' చిత్రంపై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. ఈ భారీ అడ్వెంచర్ చిత్రంలో తానూ భాగం కావాలని ఎవరికి ఉండదు అని ప్రశ్నిస్తూనే, ఆ ప్రాజెక్ట్ కోసం తాను కూడా ఒక సామాన్య అభిమానిలా ఎదురుచూస్తున్నట్లు సుమంత్ తెలిపారు.

# సీతైనా.. సుమతైనా.. ఆమే



గ్లామర్ షోతో మెప్పించే హీరోయిన్స్ కి ఒక టైం దాటాక ఛాన్స్ లు వస్తాయన్న గ్యారెంటీ లేదు కానీ తమ అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకునే కథానాయికలకు మాత్రం ఎప్పటికీ డిమాండ్ ఉంటుంది. కొంతమంది హీరోయిన్స్ ముందు గ్లామర్ విషయంలో మొహమాట పడినా అవకాశాలు లేని టైం లో స్కిన్ షో చేయక తప్పదని భావిస్తారు కానీ మరికొంతమంది భామలైతే అవకాశాలు లేకపోయినా పర్లేదు కానీ గ్లామర్ షో చేసేది లేదని ఫిక్స్ అవుతారు. అలాంటి వారు తమ ప్రతిభతో ప్రేక్షకులను మెప్పిస్తూ వస్తారు. అలాంటి హీరోయిన్స్ లిస్ట్ లో సాయి పల్లవి ఉంటుంది. మళయాళ ప్రేమమ్ సినిమాతో పాపులారిటీ తెచ్చుకున్న సాయి పల్లవి ఫిదాతో తెలుగు తెరకు పరిచయమైంది. అప్పటి నుంచి తెలుగులో సాయి పల్లవి సినిమా అంటే చాలు ఆడియన్స్ సూపర్ ఎగ్జైట్ అవుతారు. కొత్త పాత్రలతో సాయి పల్లవి సినిమా సినిమాకు తన మీద అంచనాలు పెరిగేలా చేసుకుంది. కథల ఎంపికలో ఆమె తీసుకునే నిర్ణయాలే ఆమెకు ఈ పాపులారిటీని తీసుకొచ్చాయి.సినిమాలు ఎన్ని చేశామన్నది కాదు ఎంతమంది ప్రేక్షకులకు దగ్గరయ్యామన్న ఆలోచనతో సాయి పల్లవి ప్రాజెక్ట్ ల కమిట్మెంట్ ఉంటుంది. సౌత్ లో ఆమె క్రేజ్ ని చూసిన బాలీవుడ్ మేకర్స్ అక్కడ ఆమెకు వరుస అవకాశాలు ఇస్తున్నారు. తెలుగులో తండేల్ తర్వాత సాయి పల్లవి నెక్స్ట్ సినిమాకు సైన్ చేయలేదు. హిందీలో రామాయణ తో పాటు ఏక్ దిన్ ప్రాజెక్ట్ లతో బిజీగా ఉంది ఈ అమ్మడు.ఇక లేటెస్ట్ గా మన రెబల్ స్టార్ ప్రభాస్ కల్కి 2898 ఏడి సీక్వెల్ లో కూడా సాయి పల్లవి సెలెక్ట్ అయ్యిందని తెలుస్తుంది. కల్కి పార్ట్ 1లో దీపిక పదుకొనె చేసిన సుమతి రోల్ కి ఆమె ప్లేస్ లో సాయి పల్లవిని రీప్లేస్ చేస్తున్నారు. ఓ పక్క సీతమ్మ పాత్రలో సాయి పల్లవి పెర్ఫార్మెన్స్ కోసం ఆమె ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తుండగా ఆ క్రేజీ ప్రాజెక్ట్ తో పాటు కల్కి 2 లో సాయి పల్లవి ఎంట్రీ మరింత ఎగ్జైటింగ్ గా ఉంది.సినిమాల విషయంలో తనకు వచ్చే ఛాలెంజింగ్ రోల్స్ ని యాక్సెప్ట్ చేస్తూ ప్రేక్షకులు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తూ మరింత క్రేజ్ సంపాదిస్తుంది సాయి పల్లవి. నెక్స్ట్ రాబోతున్న భారీ సినిమాలతో సాయి పల్లవి పేరు పాన్ ఇండియా లెవెల్ లో మారుమోగిపోతుందని చెప్పడంలో సందేహం లేదు. టాలీవుడ్ లో స్టార్ క్రేజ్ తో ఫాం కొనసాగిస్తున్న సాయి పల్లవి ప్రస్తుతం కమిటైన సినిమాలు చేసిన తర్వాత ఆమె రేంజ్ మరింత పెరిగే అవకాశం ఉంది. రామాయణం, కల్కి 2 సినిమాలు సాయి పల్లవి కెరీర్ లో స్పెషల్ ప్రాజెక్ట్స్ గా మిగిలిపోతాయని చెప్పొచ్చు. దీపిక ప్లేస్ లో సాయి పల్లవి ఆమెను మర్చిపోయేలా చేయగలిగితే మాత్రం అమ్మడు నెక్స్ట్ లెవెల్ రేంజ్ సంపాదించే అవకాశం ఉంది.

# నేటి నుంచి ఓటిటిలోకి రాజాసాహెబ్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు మారుతి కాంబినేషన్‌లో వచ్చిన క్రేజీ హారర్-కామెడీ మూవీ 'ది రాజాసాబ్' ఓటీటీలోకి రాబోతున్న విషయం తెలిసిందే. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం విడుదలైన నెల రోజుల్లోపై ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ సంస్థ జియో హాట్‌స్టార్ అత్యంత భారీ ధరకు ఈ సినిమా హక్కులను సొంతం చేసుకోగా.. ఫిబ్రవరి 6 నుంచి ఈ సినిమా జియో హాట్‌స్టార్‌లో తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. అయితే ఓటీటీ వెర్షన్‌కి సంబంధించి గుడ్ న్యూస్ తెలిపింది చిత్రయూనిట్. ఈ సినిమా ఎక్స్‌టెండెడ్ కట్‌తో ఓటీటీలోకి రాబోతున్నట్లు ప్రకటించింది. దీంతో థియేటర్‌లో మిస్ అయిన ప్రేక్షకులకి ఇది గుడ్ న్యూస్ అని చెప్పవచ్చు. ప్రభాస్‌ను వింటేజ్ లుక్‌లో చూపిస్తూ మారుతి తెరకెక్కించిన ఈ చిత్రంలో సంజయ్ దత్, మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. రాజు అలియాస్ రాజాసాబ్ (ప్రభాస్)కు అమ్మానాన్న అన్నీ నాయనమ్మ గంగాదేవి(జరీనా వహాబ్)నే. గంగాదేవికి అల్జీమర్స్. ప్రతి విషయాన్ని మర్చిపోతుంటుంది. కాకపోతే ఎప్పుడో తనని విడిచిపెట్టి వెళ్ళిపోయిన భర్త కనకరాజు (సంజయ్‌దత్)ని మాత్రం గుర్తుపెట్టుకుంటుంది. తాత కనకారాజు కోసం వెదుకుతున్న రాజుకు కొన్ని సంచలన నిజాలు తెలుస్తాయి. నర్సాపూర్ అడవిలోని ఓ రాజమహల్ వున్నాడనే సంగతి తెలుసుకుంటాడు. ఆ రాజమహల్ అడుగుపెట్టిన రాజుకి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి ? కనకరాజు గురించి ఎలాంటి నిజాలు తెలుసుకున్నాడు? అసలు గంగాదేవి గతం ఏమిటి? కనకరాజు గంగాదేవిని ఎందుకు వదిలివెళ్ళిపోయాడు? తన లక్ష్యం ఏమిటి? నాయనమ్మ కోసం రాజు ఎలాంటి పోరాటం చేశాడనేది మిగతా కథ.